# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

**98665 32777**

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA News Channel

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం

సంపుటి: 3 సంచిక: 21 | www.todaytelangananews.com | తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ ఆదివారం, అక్టోబర్ 12 2025 | పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


**పంచాంగం - 12 అక్టోబర్ 2025 - ఆదివారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - శరత్ ఋతువు
ఆశ్వయుజ మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:12
సూర్యాస్తమయం - సా. 5:52
తిథి - షష్ఠి మ. 2:21 వరకు
తరువాత సప్తమి
సంస్కృత వారం - భాను వాసరః
నక్షత్రం - మృగశిర మ. 1:38 వరకు
తరువాత ఆరుద్ర
యోగం - వారియ ఉ. 10:52 వరకు
కరణం - వనిజ మ. 2:21 వరకు, వనిజ మ. 2:21 వరకు
వర్జ్యం - రా. 9:36 నుండి రా. 11:07 వరకు
దుర్ముహూర్తం - సా. 4:19 నుండి సా. 5:06 వరకు
రాహుకాలం - సా. 4:25 నుండి సా. 5:52 వరకు
యమగండం - మ. 12:02 నుండి మ. 1:30 వరకు
గులికాకాలం - మ. 2:57 నుండి సా. 4:25 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:36 నుండి తె. 5:24 వరకు
అమృత ఘడియలు - తె. 5:25 నుండి ఉ. 6:54 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:39 నుండి మ. 12:25 వరకు




## నోబెల్ శాంతి బహుమతి ఇమ్మని అడగలేదు

- మచాడతో ఫోన్‌లో మాట్లాడనని ట్రంప్ వెల్లడి
- ఆమె పోరాటానికి తన మద్దతు ఉంటుందని ప్రకటన

**వాషింగ్టన్, అక్టోబర్ 11:** ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ బహుమతి కోసం ట్రంప్ తహతహలాడిన విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ 'శాంతి' ఆశలపై నీళ్లు చల్లుతూ 2025 నోబెల్ శాంతి బహుమతి వెనెజువెలా ప్రధాన ప్రతిపక్ష నాయకురాలు, ప్రస్తు తం అజ్ఞాతంలో ఉన్న మరియా కొరీనా మచాడోకు నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో మిగతా2లో...

# వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక



- ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి
- ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి
- జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం
- సాగు వ్యవయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ

ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 11:** దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, దేశం లోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయంపై మిగతా2లో...

# హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్



- 42శాతం బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం
- పార్టీ నేతలు, మంత్రులతో చర్చించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,అక్టోబర్11:** బీసీ రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు కి వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవో 9 పై తెలంగాణ హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు ను స్టడీ చేసిన ప్రభుత్వం.. సీనియర్ కౌన్సిల్ తో సుప్రీంకోర్టు లో వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అభిషేక్ మను సింగ్వి తో పాటు సిద్దార్థ దవే.. రిజర్వేషన్ల పై ప్రావీణ్యం కలిగిన అడ్వకేట్ లతో వాదనలు వినిపించాలని నిర్ణయించినట్లు సమాచారం. హైకోర్టు స్టే నేపథ్యంలో స్థానిక మిగతా2లో...

# ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

- కాలుష్య నియంత్రణ అధికారులతో పవన్ చర్చలు



**అమరావతి, అక్టోబర్ 11:** ఉప్పాడ మత్స్యకారులతో చర్చించిన తరవాత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాలుష్య సమస్యలపై చర్యలకు ఉపక్రమి ంచారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పవన్ కల్యాణ్ ఇవాళ శనివారం మిగతా2లో...



## వాట్సాప్ లేకుంటే ఏమి...?

- 'అరట్టై' ఉపయోగించండి
- పిటిషనర్‌కు సుప్రీం సలహా

**న్యూఢిల్లీ, అక్టోబర్ 11:** వాట్సప్‌కు పోటీగా తీసుకొచ్చిన స్వదేశీ మెసేజింగ్ యాప్ "అరట్టై' పేరు ఇటీవల నెట్టింట మార్మోగుతోంది. తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనూ దీని ప్రస్తావన మిగతా2లో...

# 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

- బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు



**హైదరాబాద్,అక్టోబర్11:** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మరోసారి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేష న్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలుపై హైకోర్టు స్టే ఇచ్చినందున సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అక్కడ వెసులు బాటు దొరుకుతదని ఆశిస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లు ఆపటంలో అసలైన ముద్దాయి బీజేపీ అని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ మిగతా2లో...

# జూబ్లీహిల్స్ కోసం బిఆర్ఎస్ వార్ రూమ్



**పార్టీ నేతలతో కెటిఆర్ టెలి కాన్ఫరెన్స్**

**హైదరాబాద్,అక్టోబర్11:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై ప్రతిపక్ష బీఆర్ఎస్ సీరియస్‌గా దృష్టి సారించింది. ఇందులో భాగంగా శనివారం ఉప ఎన్నిక ఇంఛార్జ్‌లతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ టెలీ కాన్ఫిరెన్స్ నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంపై ఇంచార్జ్‌లకు కేటీఆర్ దిశానిర్దేశర చేశారు. మరోవైపు బై ఎలక్షన్ కోసం వార్ రూం ఏర్పాటు చేస్తోంది బీఆర్ఎస్. వార్ నుంచే ఉప ఎన్నిక కార్యకలాపాలు నిర్వహించాలని నిర్ణయించిం ది. ఉప ఎన్నిక ప్రచారం, సభలు, ర్యాలీలకు బీఆర్ఎస్ ఎ÷-లాన్‌ను సిద్ధం చేస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రులు కేటీఆర్, మిగతా2లో...

# పదేళ్లలో కాళేశ్వరం కడితే.. మూడేళ్లకే కూలింది

- అయినా రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి
- కృష్ణాగోదావరి జలాల్లో రాజీపడేది లేదు
- ఆల్మట్టి ఎత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం
- హరీష్ రావు అబద్దాల ప్రచారంమానుకోవాలి
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్




# కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ

- మేడారం కాంట్రాక్టుల విషయంలో రచ్చ
- వరంగల్‌లో వేలు పెడుతున్న పొంగులేటి
- మండిపడ్డ కొండా సురేఖ దంపతులు







# ఐపీఎస్ అధికారి సూసైడ్ కేసు..

- రోహ్‌తక్ ఎస్పీపై బదిలీ వేటు

# వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చిందన్నారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి.. ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని ప్రధాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలుచేస్తోందన్నారు. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోందన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. గవర్నర్ దగ్గర బిల్లుని పెండింగ్ లో ఉంచారని.. గవర్నర్‌ను నియమించేది ఎవరని ప్రశ్నించారు. మూడు చట్టాలు ఒక ఆర్డినెన్సు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉందన్న ఆయన.. మోదీ బీసీ ప్రధాని అని చెప్పుకునే బీజేపీ నేతలు, బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఎందుకు ఒత్తిడి తీసుకురావటం లేదు? అని ప్రశ్నించారు. ఏపీ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో చేయాల్సింది అంత చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఉదాసీనత వల్ల జీవో ఇచ్చారని దుయ్యబట్టారు.

## జూబ్లీహిల్స్ కోసం బిఆర్ఎస్ వార్ రూమ్

(మొదటి పేజీ తరువాయి)

హరీష్ రావు ర్యాలీలు నిర్వహించనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో బీఆర్ఎస్ ముందుకు వెళ్తోంది. కాగా.. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది.జూబ్లీహిల్స్‌లో మరోసారి గులాబీ పార్టీ జెండా ఎగువేయాలనే లక్ష్యంతో ఉంది బీఆర్ఎస్. అందులో భాగంగానే జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పేరును ప్రకటించింది ఆ పార్టీ. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం బీఆర్ఎస్‌కు పెద్ద సవాల్ అనే చెప్పుకోవాలి. ఇప్పటికే ప్రచారాన్ని కూడా నిర్వహిస్తోంది. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తోంది. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకోవాలనే పట్టుదలతో బీఆర్ఎస్ ఉంది.నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగనుంది. నవంబర్ 14న కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈనెల (అక్టోబర్) 13న నోటిఫికేషన్ విడుదల కానుండగా.. అక్టోబర్ 21 నామినేషన్ దాఖలుకు చివరి తేదీ. అలాగే ఈనెల 22న నామినేషన్ల పరిశీలన జరుగనుంది.

## పదేళ్లలో కాళేశ్వరం కడితే..మూడేళ్లకే కూలింది

**హనుమకొండ,అక్టోబర్11:** తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు తాము పోరాడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఇప్పటికే లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే ఆలమట్టి ఎత్తు పెంపునకు వ్యతిరేకంగా కూడా తాము ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కట్టకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. అయితే నీటి పంపకాల పంచాయతీలో మంత్రి హోదాలో హాజరైన ఏకైక వ్యక్తిని తానేనని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మీరు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాకుండా పోయిందంటూ హరీశ్ రావుకు చురకలంటించారు. ఈ 22 నెలల్లో కాళేశ్వరం ప్రాజక్ట్ నయాపైసా కూడా పనికి రాలేదన్నారు. మంత్రి సీతక్కతో కలిసి హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉండి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి చుక్కనీరు లిఫ్ట్ చేయకుండా మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడో పంటలో కూడా భారతదేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 108.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పడుతోంది. దాంట్లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయబోతోంది. భారత దేశంలో ఇంత ధాన్యం ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయలేదని మంత్రి వివరించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో గోదావరి జలాలను ఆంధ్రకు అప్ప జెప్పారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా నీటిని తాము కాపాడుకుంటామని తెలిపారు. తప్పుడు మాటల ద్వారా అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారంటూ హరీశ్ రావుపై మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ కట్టిన ఏకైక కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ కూలిపోయిందని వ్యంగ్యంగా అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ తుమ్మిడిహెట్టి వద్ద ట్టటెడు మట్టి ఎత్త లేదని విమర్శించారు. గోదావరి జలాల విషయంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హరీశ్ రావు మాట్లాడిన మాటలలో వాస్తవాలు ఏమి లేవని.. ఈ తరహా ప్రచారాన్ని మానుకోవా లంటూ ఆయనకు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డుల కెక్కిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభమవుతాయన్నారు. అది కూడా మూడేళ్లకే కూలిందని మంత్రి ఉత్తమ్ అన్నారు.అవాస్తవాలు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావుకు తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అబద్దాలను ప్రచారం చేస్తూ ఆరోపణలు చేయడం సరికాదంటూ హరీశ్ రావుకు ఆయన హితవు పలికారు. బనకచర్లపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అంతేకాదు.. బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి పార్టీ వ్యతిరేకమని తాము మొదటి నుంచి చెబుతున్నామని గుర్తు చేశారు.

## 14న బిసి కులాల బంద్: కిషన్ రెడ్డి మద్దతు కోరిన కృష్ణయ్య

**హైదరాబాద్,అక్టోబర్11:** బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ సంఘాల నాయకుడు ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అందరూ కలిసి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు, కుల సంఘాలు బంద్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారని

## కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ

**వరంగల్,అక్టోబర్11:** మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం మరువక ముందే.. కాంగ్రెస్ క్యాబినెట్ మంత్రుల మధ్య మరో లొల్లి మొదలైంది. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఆ శాఖకు చెందిన మంత్రుల మధ్య విభేదాలు ముదిరి రచ్చకెక్కాయి. మంత్రి పొంగులేటిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. వరంగల్ రాజకీయాలతోపాటు దేవాదాయ శాఖలో మంత్రి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నట్లు కొండా దంపతులు అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి ఫోన్ చేసిన కొండా మురళి ఆయనకు ఫిర్యాదు చేశారు. పొంగులేటి తన సొంత కంపెనీకి పనులు ఇప్పించుకుంటున్నారని తెలిపారు. ఆయన వల్ల జిల్లాలో తాము ఇబ్బంది పడుతున్నామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లా రాజకీయాలను ఖర్గేకి వివరించారు. పార్టీ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లారు. హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చిందని కొండా దంపతులు పేర్కొన్నారు. కాగా, ఇటీవల మేడారంలో పర్యటించిన సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి.. పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ జిల్లా రాజకీయాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జోక్యం చేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ నేత కొండా మురళి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో పొంగులేటి పెత్తనం ఏంటని ఆయన ప్రశ్నించారు. దీనిపై ఏఐసీసీకి ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖలో పొంగులేటి జోక్యంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేకు ఫిర్యాదు చేశారు. మేడారం టెండర్ల వ్యవహారంపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పొంగులేటి సొంత కంపెనీకి పనులు ఇప్పించుకున్నారని అందులో ఆరోపించారు. ఈ వ్యవహారంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతోపాటు మీనాక్షి నటరాజన్‌కు సైతం కొండా మురళి ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు.

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

● హైదరాబాద్

### వాతావరణ కేంద్రం వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్11:** తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తమిళనాడు తీరప్రాంతం, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని పేర్కొంది. ఉత్తర కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని.. దక్షిణ ఒడిశా నుంచి ఏపీ తీర ప్రాంతం మీదుగా ఉత్తర తమిళనాడు వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని చెప్పింది. శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో.. సోమవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగు లాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మ హబూబాబాద్, వరం గల్, హను మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన

## నోబెల్ శాంతి బహుమతి ఇమ్మని అడగలేదు

(మొదటి పేజీ తరువాయి)

శాంతి బహుమతి దక్కకపోవడంపై ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ మేరకు మరియా కొరీనా మచాడోతో ఫోన్‌లో సంభాషించినట్లు తెలిపారు. 'కొరీనా మచాడోతో ఫోన్‌లో మాట్లాడాను. నా గౌరవార్థం దాన్ని స్వీకరించినట్లు ఆమె నాతో చెప్పారు. అలా అని ఆ బహుమతి నాకు ఇచ్చేయమని నేను అడగలేదు. విపత్తు సమయంలో వెనెజువెలాలోని ప్రజలకు ఆమె చాలా సాయం చేశారు. నేను ఆమెకు తోడున్నా. ఇకముందు కూడా ఉంటా' అని వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి మరియా కొరీనా మచాడోను వరించిన విషయం తెలిసిందే. ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేసిన మచాడో వెనెజువెలా ఉక్కు మహిళగా కూడా పేరుపొందారు. టైమ్ మ్యాగజైన్ ప్రచురించిన ప్రపంచంలోని అత్యంత పలుకుబడిగల 100 మంది ప్రముఖుల జాబితాలో కూడా ఆమె చోటు దక్కించుకున్నారు. గత ఏడాది జరిగిన వెనెజువెలా పార్లమెంట్ ఎన్నికలలో భారీ స్థాయిలో రిగ్గింగ్ జరిగి ప్రస్తుత అధ్యక్షుడు నికొలస్ మదురో గెలుపొందిన తర్వాత 58 ఏళ్ల మచాడో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ శాంతి బహుమతి దక్కడంపై మరియా కొరీనా స్పందిస్తూ.. 'స్వేచ్ఛ కోసం, ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న వెనెజువెలా ప్రజలందరికీ ఈ గుర్తింపు గొప్ప ప్రేరణ ఇస్తుంది. లక్ష్యసాధనలో విజయానికి చేరువలో ఉన్నాం.

## ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

## వాట్సాప్ లేకుంటే ఏమి...?

(మొదటి పేజీ తరువాయి)

వచ్చింది. వాట్సప్ ఖాతా పునరుద్ధరణకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వాట్సప్ లేకపోతే ఏం.. అర్టై వాడొచ్చు కదా అని సూచించింది. తన ఖాతాను వాట్సప్ బ్లాక్ చేసిందని, దాన్ని పునరుద్ధరించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. సామాజిక మాధ్యమాలు ఇలా ఖాతాలను ఉన్నట్టుండి నిషేధించకుండా ఉండేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తంచేసింది. ఆర్టికల్ 32 కింద ఈ పిటిషన్ ఎందుకు వేశారని అడిగింది. వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది బదులిస్తూ.. పిటిషనర్ ఓ పాలీ డయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్నారు. గత 10-12 ఏళ్లుగా వాట్సప్‌లోనే తన క్లయింట్‌లతో టచ్‌లో ఉన్నారు. ఉన్నట్టుండి ఆ ఖాతాను బ్లాక్ చేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. అయితే ఏంటీ? కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి. వాటిని ఉపయోగించొచ్చు కదా..! ఈ మధ్యే స్వదేశీ యాప్ 'అర్టై' కూడా వచ్చింది. దాన్ని వాడుకోండి. మేక్ ఇన్ ఇండియా! అని సూచించింది. ఈ పిటిషన్ హైకోర్టులో కూడా విచారణకు అర్హమైంది కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనిపై ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించింది. కోర్టు అనుమతితో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.దేశీయ సంస్థ జోహో అభివృద్ధి చేసిన అర్టైకి విపరీతమైన ప్రజాదరణ లభిస్తోంది. ఇప్పటికే కోటి మందికి పైగా దీన్ని డౌన్‌లోడ్ చేసుకున్నారు. అర్టై అంటే తమిళంలో పిచ్చాపాటీ సంభాషణ అని అర్థం. ఈ యాప్ ద్వారా మెసేజ్‌లు, వాయిస్, వీడియో కాల్స్ చేసుకోవటానికి, మీటింగుల్లో పాల్గొనటానికి, స్టోరీలు, ఫొటోలు, డాక్యుమెంట్స్ షేర్ చేసుకోవచ్చు.

## ఐపీఎస్ అధికారి సూసైడ్ కేసు..

● రోహ్‌తక్ ఎస్పీపై బదిలీ వేటు

**చండీగఢ్, అక్టోబర్ 11:-** హర్యానా అదనపు డీజీపీ వై పూరన్ కుమార్ ఆత్మహత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రోహతక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాని ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. ఆయన స్థానంలో సురీందర్ సింగ్ భోరియాను నియమించింది. పూరన్ కుమార్ ఆత్మహత్యపై విమర్శలతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ కేసు విచారణకు సిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు చండీగఢ్ పోలీస్ చీఫ్ సాగర్ ప్రీత్ హుడా ఇప్పటికే ప్రకటించారు. తన భర్త ఆత్మహత్యకు రాష్ట్ర డీజీపీ శత్రుజీత్ సింగ్ కపూర్, రోహతక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాలే కారణమని ఆరోపిస్తూ పూరన్ కుమార్ భార్య, ఐఏఎస్ అధికారి అన్మీత్ కుమార్ ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వం స్పందించాల్సి వచ్చింది. దీంతో వారిపై ఎఫ్ఐఆర్ నమోదైంది.

## హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్

(మొదటి పేజీ తరువాయి)

సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయిచింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింగ్వి తదితరులు జూమ్ మీటింగ్ లో మాట్లాడారు. హైకోర్టు స్థానిక సంస్థలు ఎన్నికల నోటిఫికేషన్, జీవో 9 మీద స్టే ఇవ్వడంపై తదుపరి చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. జీవో 9 ని అమలు చేసేందుకు సుప్రీం కోర్ట్ తలుపు తట్టాలని నిర్ణయానికి వచ్చారు.ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ అన్నారు. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న లక్ష్యం గా ముందుకెళ్తోంది. బీసీలకు రిజర్వేషన్లు విషయం తేల్చే వరకు స్థానిక ఎన్నికలకు వెళ్లబోమని ఇప్పటికే మంత్రులు చెప్పారు. మరో వైపు సుప్రీం తీర్పు ప్రకారం పాతపద్దతిలో అంటే.. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు తెలిపింది. జీవో 9 పై మాత్రమే స్టే ఇచ్చిందని..రిజర్వేషన్ల విషయంలో క్లారిటీ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వానికి లేఖ రాసింది. మరోవైపు వచ్చే వారంలో క్యేబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. కాగా హైకోర్టు జీవో 9పై స్టే విధిస్తూ, 2 వారాల్లో పిటిషనర్లు కౌంటర్ దాఖలు చేయాలని, అలాగే 4 వారాల్లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. తాజాగా బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఆర్డర్ కాపీ వెలువడింది. జీఓ 9, 41, 42 ల పై హైకోర్టు స్టే విధించింది. ట్రిపుల్ టెస్టు పాటించకపోవడం పై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం

# నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## గుత్తి కోయ గూడ ల్లో ప్రాథమిక పాఠశాల భవనాల ప్రారంభోత్సవం

**టుడే తెలంగాణ న్యూస్ ములుగు జిల్లా :** రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కనాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారుశనివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని కొండపర్తి క్రాస్ చేన్నాపురం తోగు వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను, లవ్వల స్టేజి జలగలంచ వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,





ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జలగలంచ, చేన్నాపురం తోగు గుత్తి కోయ గూడెం రిజర్వ్ ఫారెస్ట్ లో ఉండటం ద్వారా కొన్ని సమస్యలు ఉత్పన్నమవు తున్నాయని అయినప్పటికీ గుత్తి కోయ పిల్లలకు చదువు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాలలను నిర్మించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే అందరికీ సోలార్ లైట్స్ ఏర్పరచడం జరుగుతుందని దాదాపు ఈ 53 గుత్తి కోయ హాబిటేషన్లో సర్వే నిర్వహించి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జలగలంచ ప్రాంతం రహదారికి పక్కనే ఉన్నందున పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు వైపు వెళ్ళనివ్వకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ పాఠశాలల ఏర్పాటులో సహకరించిన జిల్లా అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.
అనంతరం గుత్తి కోయ చిన్నారులతో మంత్రి ముచ్చటించడంతో చిన్నారుల్లో ఉత్సాహం ఉప్పొంగింది. ఈ కార్యక్రమంలో డి పి ఓ దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

# పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్ష

- **కేసుల దర్యాప్తులో నైపుణ్యం ప్రణాళికతో ముందుకు.**
- **ప్రజల మద్దతుతో ఆధునిక పోలీసింగ్.**
- **ఎవరైనా వ్యక్తులు ప్రజలను ఇబ్బందులు పెట్టిన, దౌర్జన్యాలకు పాల్పడ్డ కఠిన చర్యలు తప్పవు.**

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట:** దీర్ఘకాలిక పెండింగ్ కేసుల పరిష్కారం, పోలీసు సిబ్బంది సంక్షేమం, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండడం, రౌడీషీటర్స్ ట్రబుల్ మాంగర్స్ పై నిఘా, సాంకేతిక సద్వినియోగం, పోలీసు లక్ష్యాలు, ఉద్దేశ్యం అంశాలపై ఈరోజు డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు స్థాయి అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు సమీక్ష నిర్వహించారు. ప్రజల మద్దతుతోనే ఆధునిక పోలీసులను నిర్వహించగలం అని ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు విభాగం ప్రజలకు వేగవంతమైన నాణ్యమైన, నైపుణ్యంతో కూడిన పారదర్శకమైన పోలీస్ సేవలను అందించడానికి కృతజ్ఞత ఉన్నది అని, దీనిలో భాగంగానే రాష్ట్ర పోలీస్ శాఖ అత్యాధునికమైన సాంకేతికని కలిగి ఉన్నది అని ఎస్పీ తెలిపారు. క్షేత్రస్థాయిలో పోలీసు విధులను ఇన్స్పెక్టర్లు, డిఎస్పీలు నిశిత పర్యవేక్షణ చేస్తేనే ఆధునిక పోలీసింగ్ విజయవంతంగా ముందుకు వెళుతుందని సాంకేతికమైన సేవలను విస్తృతపరచవచ్చు అని తెలిపారు. ఇందుకోసం ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండడం చాలా ముఖ్యం, పోలీస్ స్టేషన్లో కిందిస్థాయి సిబ్బంది నుండి పై స్థాయి వరకు ప్రతి ఒక్కరి సంక్షేమం చూస్తూనే విధులు నిర్వహణలో పటిష్టంగా పనిచేసేలా కృషి చేయాలని తెలిపారు. నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల రక్షణలో భద్రతలో బాధ్యతగా






ఉండాలని ప్రతి ఫిర్యాదుదారునికి నమ్మకం కలిగించేలా పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ప్రజలను ఎవరైనా వ్యక్తులు దౌర్జన్యంతో బెదిరింపులకు గురిచేసిన ఇబ్బందులు కలిగించిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు, రౌడీ షీటర్స్ ట్రబుల్ మందసపై జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టనిగా ఉంచామని వారి యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు డిజిటల్ జియో ట్యాగింగ్ కు అనుసంధానం చేసి పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. కేసుల దర్యాప్తులో నైపుణ్యం సాధించాలని ప్రతి కేసును త్వరితగతిన చేదించాలని సూచించారు. ప్రజల భద్రత విషయంలో సీసీ కెమెరాలు అత్యంత ప్రామాణికమైనవని సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి అని జిల్లాలో ఎక్కువ మొత్తంలో సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం నేను సైతం కమ్యూనిటీ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, సమాజంలో అత్యంత తీవ్రమైన ప్రమాదకరంగా ఉన్న గంజాయిని క్షేత్రస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు, రోడ్డు భద్రతా చర్యల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు, విధులు చేస్తున్న ప్రదేశంలోనే అందుబాటులో ఉంటూ ఎల్లప్పుడు ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి లు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డిఎస్పీలు ప్రసన్నకుమార్, రవి, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాజశేఖర్, వెంకటయ్య, నాగేశ్వరరావు, శివశంకర్, రామకృష్ణారెడ్డి, చరమందరాజు మరియు ఐటి టెక్నాలజీ ఆర్ఎస్ఐ రాజశేఖర్ సిబ్బంది ఉన్నారు

# గడువు తీరిన స్థానిక సంస్థల ఎన్నికలకు పాత విధానంలో ముందుకెళ్లొచ్చు : హైకోర్టు


**హైదరాబాద్:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను నిలిపివేసినందున గడువు తీరిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి పాత విధానం ప్రకారం ఎన్నికల సంఘం ముందుకు వెళ్లవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. రిజర్వే షన్లు 50 శాతానికి మించొద్దని తెలిపింది. స్థానిక సంస్థల కాలప రిమితి దాటినప్పుడు రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ట్రిపుల్ టెస్ట్ నిర్వహించే పరిస్థితులు లేకపోతే ఎన్నికల సంఘం ఆ దామాషా సీట్లను ఓపెన్ కేటగిరీ సీట్లుగా నోటిఫై చేసి ఎన్నికలకు వెళ్లవచ్చంటూ రాహుల్ రమేశ్ వాగ్ కేసులో సుప్రీంకోర్టు 2022లో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొంది. స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత : దీని ప్రకారం 42 శాతం జీవోను ఈ కోర్టు నిలిపివేసినందున దామాషా సీట్లను ఓపెన్ కేటగిరీ కింద నోటిఫై చేసి స్థానిక సంస్థల ఎన్నికలపై ముందుకు వెళ్లవచ్చని స్పష్టతను ఇచ్చింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ జారీ చేసిన జీవో9, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి జారీ చేసిన 41,42లను , ఎన్నికల షెడ్యూలు నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆపరేశ్ కుమార్ సింగ్,



జస్టిస్? జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వుల పూర్తి ప్రతి శుక్రవారం చెప్పిందంటే : వికాస్‌కిషన్‌రావు గవాలి కేసును పరిగణనలోకి తీసుకుని జీవో 9, 41, 42లను నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తున్నాం. ప్రతివాదులు లేవనెత్తిన అన్ని అంశాలపై మేం ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం లేదు. ఎన్నికలకు ముందుకు వెళ్లవచ్చు. అయితే రిజర్వేషన్‌లు 50 శాతానికి మించరాదు. దామాషా సీట్లను ఓపెన్ కేటగిరీగా నోటిఫై చేసి ఎన్నికలు నిర్వహించాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ ప్రభుత్వం జీవో 9 జారీ చేసింది. దీని కారణంగా రిజర్వేషన్‌లు 67 శాతానికి చేరతాయి. జీవో జారీ చేయకముందు ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం, ఓబీసీలకు 25 శాతం మొత్తం 50 శాతం రిజర్వేషన్‌లుండగా ఇవి వికాస్ కిషన్‌రావు గవాలి కేసులో సుప్రీం కోర్టు విధించిన 50 శాతం పరిమితికి లోబడి ఉన్నాయి. ప్రత్యేకంగా కమిషన్‌ను ఏర్పాటు : ఓబీసీలకు రిజర్వేషన్‌లు కల్పించే ముందు కృష్ణమూర్తి కేసులో పేర్కొన్న ట్రిపుల్ టెస్ట్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాల్సిందే. ట్రిపుల్ టెస్ట్‌కు అనుగుణంగా రాష్ట్రంలో వెనుక బడిన వర్గాలపై సర్వే నిర్వహించడానికి ప్రత్యేకంగా కమిషన్‌ను ఏర్పాటు చేసి, కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్‌లు కల్పించినట్లు రాష్ట్ర ప్రభుత్వం వాదనలు వినిపించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 శాతం పరిమితి అన్నది కఠినమైన నియమం కాదని, సవరించుకునే వెసులుబాటు ఉందని వాదించింది.

# మా జిల్లాలో పొంగులేటి పెత్తనం ఏంటి

**వరంగల్ జిల్లా :** ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత విభే దాలు బయటపడ్డాయి. ఇన్‌చార్జ్ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డిపై జిల్లా మంత్రి కొండా సురేఖ భర్త, సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక రాజకీయాల్లో జోక్యం చేసుకుంటున్నారని, పెత్తనం చెలాయిస్తున్నారని ఆరోపిస్తూ ఫైరయ్యారు. ఈ మేరకు ఏఐసీసీకి ఫిర్యాదు చేసినట్లు కొండా మురళి వెల్లడించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి రెవెన్యూ, సమాచార శాఖ బాధ్యతలు చూస్తుండగా.. కొండా సురేఖ దేవాదాయ శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. దేవాదాయ శాఖకు సంబంధించిన అంశాల్లో ముఖ్యంగా మేడారం జాతర పనుల టెండర్ల వ్యవహారంలో మంత్రి పొంగులేటి అక్రమ జోక్యం చేసుకుంటున్నారని కొండా మురళి ప్రధానంగా ఆరోపించారు. మేడారం పనుల టెండర్లను పొంగులేటి తన సొంత కంపెనీకి, సన్నిహితులకు ఇప్పించుకున్నారని ఆరోపిస్తూ ఏఐసీసీకి ఫిర్యాదు



చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అలాగే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పొంగులేటిపై ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై హైకమాండ్ నుంచి తనకు సానుకూల స్పందన వచ్చిందని కొండా మురళి వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా నియమించింది. అయితే.. మంత్రిగా వరంగల్ అభివృద్ధి పనుల్లో పాల్గొంటున్న పొంగులేటి.. జిల్లాలోని ఇతర మంత్రులు, ఎమ్మెల్యేల అధికార పరిధిలోకి కూడా జోక్యం చేసుకుంటూ తమకు వ్యతిరేకంగా రాజకీయం చేస్తున్నారని కొండా మురళి వర్గం ఆరోపిస్తోంది. 'ఈ జిల్లాలో పొంగులేటి పెత్తనం ఏంటని' కొండా మురళి బహిరంగంగానే ప్రశ్నించారు. ముఖ్యంగా, కొండా మురళి సతీమణి కొండా సురేఖ కూడా రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలకు మధ్య విభేదాలు పెరుగుతున్న సమయంలోనే.. కొండా మురళి ఏకంగా ఇన్‌చార్జ్ మంత్రిపైనే హైకమాండ్‌కు ఫిర్యాదు చేయడం కాంగ్రెస్ అంతర్గత రాజకీయాల్లో పెను దుమారం సృష్టించింది. దీనిపై అధిష్ఠానం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

# డీజీపీకి రాజాసింగ్ లేఖ కేసులు ఎలా పెడతారని ప్రశ్న




**హైదరాబాద్, అక్టోబర్ 11:** హైదరాబాద్‌లో తన మీద పోలీసులు నమోదు చేసిన కేసుల వివరాలను గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బయటపెట్టారు. అక్రమ కేసులను నమోదు చేయడానికి గల కారణం ఏంటో చెప్పాలని రాష్ట్ర డీజీపీకి లేఖ రాశారు. మధ్య ప్రదేశ్‌లో జరిగిన ఓ హిందూ సభలో తాను మాట్లాడిన మాటలను పోలీసులు వక్రీకరించి కేసు నమోదు చేసారని ఫిర్యాదు చేశారు. హైరాదాబాద్ సిటీకి సంబంధం లేకుండా కేసు ఎలా పెడతారని లేఖలో ప్రశ్నించారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు. రాజాసింగ్ ఫిర్యాదుపై రాష్ట్ర పోలీసులు తీసుకునే యాక్షన్‌పై ఉత్కంఠ నెలకొంది. రాజాసింగ్‌పై నమోదైన పోలీస్ స్టేషన్ వివరాలు ఇలా ఉన్నాయి. కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్, కాలా పత్తర్ పోలీస్ స్టేషన్, నాంపల్లి పోలీస్ స్టేషన్, శాలిబండ పోలీస్ స్టేషన్, సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్, భవానీ నగర్ పోలీస్ స్టేషన్, కామాటిపుర పోలీస్ స్టేషన్, హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్, అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్, బోరబండ పోలీస్ స్టేషన్, హుస్సేనీ ఆలం పోలీస్ స్టేషన్, మాదన్నపేట పోలీస్ స్టేషన్, గోల్కొండ పోలీస్ స్టేషన్, ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్, అత్తాపూర్ పోలీస్ స్టేషన్, కుల్సుంపుర పోలీస్ స్టేషన్, పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్, నాంపల్లి పోలీస్ స్టేషన్, గుడి మల్కాపూర్ పోలీస్ స్టేషన్, బేగంపేట పోలీస్ స్టేషన్, తలాబ్ కట్ట బజార్ పోలీస్ స్టేషన్, చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్, మదనపేట పోలీస్ స్టేషన్ 2వ ఫిర్యాదు, బస్వకళ్యాణ్ కర్ణాటక పోలీస్ స్టేషన్, మలక్‌పేట పోలీస్ స్టేషన్, తాండూర్ పోలీస్ స్టేషన్, బీదర్ కర్ణాటక పోలీస్ స్టేషన్, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్, బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్, బహదూర్‌పుర పోలీస్ స్టేషన్.. ఇలా మొత్తం 31 పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు.

# భాగ్యనగరంలో బయటపడ్డ మరో భారీ స్కాం





**హైదరాబాద్, అక్టోబరు11:** భాగ్యనగరంలో మరో భారీ స్కాం వెలుగులోకి వచ్చింది. ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్లు కేటాయించి మోసానికి పాల్పడ్డాడు అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి . అధికారులకి అనుమానం వచ్చి కూపీలాగితే ఆయన డొంక కదిలింది. ఈ మేరకు డీసీ శ్రీనివాస్ రెడ్డిపై చర్యలకు సిద్ధమయ్యారు జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ . విజిలెన్స్ విచారణ చేయించి రిపోర్ట్ తెప్పించుకున్నారు కమిషనర్. డీసీ శ్రీనివాస్ రెడ్డి అక్రమంగా ఇంటి నెంబర్లు కేటాయించినట్లు విజిలెన్స్ రిపోర్ట్ తేల్చింది. కోర్టు వివాదాల్లో ఉన్న భూమికి సెల్ఫ్ అసెస్‌మెంట్ ద్వారా 10 పెద్ద బిల్డింగ్స్ ఉన్నట్లు ఇంటి నంబర్స్ కేటాయించారు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. అల్వాల్‌లోని 573, 574 సర్వే నంబర్స్‌లో ఖాళీ స్థలానికి ఇంటి నంబర్స్ కేటాయించి ప్రాపర్టీ ట్యాక్స్ నంబర్స్‌ని కేటాయించారు అల్వాల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి. ఇంటి నెంబర్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్కెచ్ వేశారు. ఫేక్ ఇంటి నెంబర్లతో కేటాయించిన ప్రాపర్టీ ట్యాక్స్ నంబర్స్‌ని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ రద్దు చేశారు . ఈ క్రమంలో అల్వాల్ డీసీ శ్రీనివాస్ రెడ్డిపై జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్, స్టేట్ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విచారణలో అల్వాల్ డిప్యూటీ కమిషనర్ వ్యవహారం బయటపడింది.

# తెలంగాణ బంద్ కిషన్ రెడ్డిని కలిసిన ఆర్ కృష్ణయ్య



**హైదరాబాద్, అక్టోబర్ 11:** తెలంగాణ స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టు స్టే ఇచ్చింది. ఇందుకు నిరసనగా బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య ఈనెల 14న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసింది. ఈ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. అందులో భాగంగా తెలంగాణ బంద్‌కు బీజేపీ మద్దతు కోరారు ఎంపీ. ఇదే విషయంపై (శనివారం) కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో ఆర్.కృష్ణయ్య భేటీ అయ్యారు. అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ జీవోపై హైకోర్టు స్టే ఇవ్వడం, ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేస్తూ.. ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తామని తెలిపారు. అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహించనున్న ట్లు చెప్పారు. అందరూ కలిసి బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు మద్దతు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక కోర్టులు జోక్యం చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. బీసీ సంఘాలు ఇప్పటికే పెద్ద ఎత్తున రౌండ్ టేబుల్ సమావేశం, నిరసనలు, ధర్నాలు చేస్తున్నారని ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు.

# రామగుండం ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు ముందడుగు



**రామగుండం :** ప్రజలకు శుభవార్త.. రామగుండం ఎయిర్‌పోర్టు కల నిజం దిశగా ముందడుగు పడింది. ఈ ఎయిర్‌పోర్టు కోసం రూ.40.53 లక్షలు మంజూరు చేసి, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు ఫ్రీ ఫీజిబిలిటీ స్టడీ ఫీజు చెల్లించింది. ఈ విషయాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఇది రామగుండం ఎయిర్‌పోర్టు స్థాపనకు ఒక చారిత్రాత్మక ముందడుగు అని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. పెద్దపల్లి జిల్లా అనంతరం మండలంలోని 591 ఎకరాల భూమిపై గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటు ప్రతిపాదనపై ఈ స్టడీ జరగనుందని గడ్డం వంశీకృష్ణ తెలిపారు. రామగుండం ఎయిర్‌పోర్టు ద్వారా పెద్దపల్లి ప్రజలకు, సింగరేణి సిబ్బందికి, విద్యార్థులు, వ్యాపార వర్గాలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు గంటల కొద్దీ ప్రయాణం చేసే అవసరం లేకుండా ప్రత్యక్ష కనెక్టివిటీ ఏర్పడుతుందని అన్నారు. దీనివల్ల నూతన ఆర్థిక, పారిశ్రామి అవకాశాలు వస్తాయని అన్నారు. ఫ్రీ ఫీజిబిలిటీ స్టడీ పూర్తయ్యాక సెంటర్ ఫిజిబిలిటీ స్టడీ ఉంటుందని గడ్డం వంశీకృష్ణ తెలిపారు.

## ప్రధాని మోదీ ఏపీ పర్యటన షెడ్యూల్ ఖరారు



**కర్నూలు, అక్టోబరు 11 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 16వ తేదీన కర్నూలు జిల్లా పర్యటనకు ప్రధాని మోదీ రానున్నారు. ఉదయం 7:50 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరనున్నారు ప్రధాని మోదీ. 16వ తేదీన ఉదయం 10:20 గంటలకు కర్నూలు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని.. అనంతరం హెలికాప్టర్‌లో సున్నిపెంటకు బయలు దేరుతారు.అక్కడ నుంచి ఉదయం 11:10 గంటలకు రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కి చేరుకోనున్నారు ప్రధాని. 16వ తేదీన ఉదయం 11:45 గంటలకు భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకోనున్నారు. మధ్యాహ్నం 1:40 గంటలకు సున్నిపెంటలో హెలిప్యాడ్ నుంచి నన్నూరు హెలిప్యాడ్‌కు బయలుదేరనున్నారు.మధ్యాహ్నం 2:30 గంటలకు రాగ మయూరి గ్రీన్ హిల్స్ వెంచర్‌కు చేరుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం రాగమయూరి గ్రీన్ హిల్స్‌లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. అనంతరం కర్నూలు ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

## వైసీపీ కీలక నాయకుడు, మాజీ మంత్రిపై కేసు నమోదు



**అమరావతి :** పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది విధులకు ఆటంకాలు కలిగించారనే అభియోగంపై వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని, మరో 29 మందిపై పోలీసులు కేసు నమోదుచేశారు. ఈ మేరకు చిలకలపూడి పీఎస్‌లో కేసు మోదు చేశారు. ఇటీవల పేర్నినాని ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు మెడికల్ కళాశాల వద్ద నిరసన చేపట్టారు. ఈ విషయంలో మచిలీపట్నం ఆర్ఆర్ పేట పోలీసులు వైసీపీ నగర కమిటీ అధ్యక్షుడు మేక సుబ్బన్నను స్టేషన్‌కు పిలిపించుకుని అనుచితంగా మాట్లాడి బెదిరించారని స్టేషన్‌కు వెళ్లి సీఐ ఏసుబాబును పేర్నినాని నిలదీశారు. పోలీసు స్టేషన్‌లో సిబ్బంది విధులకు ఆటంకం కలిగించి హల్‌చల్ చేశారు. ఈ ఘటనపై ఎస్పీ తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవడంతో నానిపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఏపీ హోంమంత్రి అనిత ఘటనపై మాట్లాడుతూ నాని స్టేషన్‌కు వెళ్లి పోలీసులను బెదిరించడం , పోలీసులను అవమానించేలా ప్రవర్తించాడని ఆరోపించారు. నానిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. తప్పు చేసిన వారికి నోటీసులిస్తామని, కేసులు పెడతామని వెల్లడించారు. గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా ఆ నాయకుల్లో మార్పు రావడం లేదని దుయ్యబట్టారు.

## తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో చిరుత పులి కలకలం



**తిరుపతి :** తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో చిరుత పులి సంచారం కలకలం సృష్టించింది. శుక్రవారం రాత్రి ఎంప్లాయిస్ క్వార్టర్స్ సమీపంలో చిరుత సంచరించింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు అక్కడున్న సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. పలువురు విద్యార్థులు కూడా చిరుత సంచరించిన దృశ్యాలను తమ కెమెరాల్లో బంధించారు. చిరుత సంచారంతో విద్యార్థులు, సిబ్బంది హడలిపోయారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపారు.సమాచారం అందుకున్న అటవీ శాఖ సిబ్బంది ఎస్వీ యూనివర్సిటీ వద్దకు చేరుకుంది. విద్యార్థులు, సిబ్బంది బయటకు రావద్దని అధికారులు హెచ్చరించారు. ఈ ఏడాది ఆగస్టు నెలలోనూ యూనివర్సిటీలో చిరుత సంచరించి అందర్నీ భయాందోళనకు గురి చేసింది. అప్పుడు ఏడీ బిల్డింగ్ వెనుక ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కింది. అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ చిరుత సంచారంతో విద్యార్థులు, సిబ్బంది వణికిపోతున్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభలు పెయింటింగ్స్‌కు ఆహ్వానం




**గుంటూరు, 11 అక్టోబర్ :** గుంటూరులో నిర్వహిస్తున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు వేదికగా అద్భుతమైన చిత్ర కళా ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా. గజల్ శ్రీనివాస్ వెల్లడించారు. 2026, జనవరి 3, 4, 5 తేదీల్లో ఈ ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతాయని వివరించారు. అందులో భాగంగా స్థానిక శ్రీ సత్యసాయి స్పిర్చివల్ సిటీ ప్రాంగణంలో 'మన అమరావతి' పేరుతో చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ ప్రదర్శనలో తెలుగు సంస్కృతి, తెలుగు భాషా వైభవం, ఆంధ్రప్రదేశ్ కీర్తి, పర్యావరణంతోపాటు ప్రకృతి సౌందర్యం తదితర అంశాలను ప్రతిబింబించే "చిత్రకళా కృతులను" ప్రదర్శించేందుకు వర్ధమాన, ప్రముఖ చిత్రకారులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. అయితే ఈ ప్రదర్శనలో ఏఐ ద్వారా రూపొందించిన చిత్రాలను మాత్రం అనుమతించబోమని స్పష్టం చేశారు.ఇక ఈ ప్రదర్శనలో పాల్గొనే ప్రతీ కళాకారునికి ప్రశంసా పత్రంతోపాటు ఈ మహాసభల అభినందన పతకం అందిస్తామని వివరించారు. చిత్రకారులు తమ చిత్రాలను కింద చిరునామాకు 2025, డిసెంబర్ 15వ తేదీ లోపు పంపాల్సి ఉంటుందని ఈ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కింది చిరునామాకు పంపాలని సూచించారు.చిరునామా:ఎస్. విజయ్ కుమార్సమన్వయకర్త %-% చిత్ర కళా ప్రదర్శన "మన అమరావతి202, సత్యవతి హోమ్స్,నిబంధనలు.గీసిన చిత్రాలు పరిమాణం: గరిష్ఠం 24" %ఇ% 30" ఉండాలని,ఏదైనా ఫ్రేమ్ చేసి ప్రదర్శనకు సిద్ధంగా ఉండాలనీ కోరారు. ఇక ఈ ప్రదర్శనలోని ఆయా చిత్రాలు విక్రయం జరిగితే.. వచ్చిన నగదు మొత్తాన్ని నేరుగా ఆయా కళాకారులకు అందజేయ బడుతుందని స్పష్టం చేశారు.తెలుగు సాంస్కృతిక గౌరవాన్ని ప్రతిబింబించే ఈ మహత్తర కళా ప్రదర్శనలో మీ విలువైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నామని కార్యదర్శి శ్రీ ధవేజి , ముఖ్య సమన్వయకర్త శ్రీ పి.రామచంద్ర రాజు, సహ సమన్వయకర్త వి.విద్యాసాగర్ తెలిపారు

## సమాజంలో మార్పు మహిళల ద్వారానే సాధ్యం: పవన్



**విజయవాడ, అక్టోబర్ 11:** నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తక ఆవిష్కరణ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ. 'నా పైన పుస్తక ప్రభావం ఎంతో ఉంది. పుస్తక పఠనం ద్వారా ఎన్నో నేర్చుకున్నాను. నేను మారిపోయాను అని కమ్యూనిస్టులు అంటున్నారు. కానీ నేను ఎప్పుడూ ఒకే ఆలోచనతో ఉంటాను. కమ్యూనిస్టు చరిత్ర, భారతీయ చరిత్ర, విశ్వదర్శనం వంటి పుస్తకాలు ఒకే సమయంలో నేను చదివాను. నేను అన్ని అంశాలపై లోతుగా పరిశీలన చేస్తాను.. మంచి పుస్తకాల కోసం తపన పడతాను. ఒక్కో పుస్తకంలో రాసే జీవితం.. వాటిలో అంశాలు మనల్ని ప్రభావితం చేస్తాయి. లక్ష్మీముట్టేస్ పూరి రాసిన సూర్యుడిని కబళించింది అంటే. ఎంతో శక్తి వంతులు అని అర్థం. హనుమంతుడే సూర్యుడిని కబళించేందుకు వెళ్లారు. సాధించాలి అనుకుంటే. సూర్యుడిని కూడా మింగేయగలవని అర్థం' అని చెప్పుకొచ్చారు.మహిళలకే తొలి ప్రాధాన్యత.మామూలుగా మిస్టర్ అండ్ మిసెస్ అంటున్నాం.. కానీ మన భారత సంస్కృతి ప్రకారం మహిళలకే తొలి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఓజీ అంటే ఏమిటి అని ఎలా చూశారో.. పుస్తకం టైటిల్ కూడా ఉత్సుకతను రేకెత్తించేలా ఉందన్నారు. ఐఎఫ్ఎస్ చదువుకున్న లక్ష్మీ నుంచి ఇలాంటి పుస్తకం రావడం ఆశ్చర్యం కలిగించిందని తెలిపారు. స్వాంతంత్ర్య సంగ్రామ సమయంలో దీరోదాత్త వనిత మాలతి పోరాటాన్నిఈ పుస్తకంలో ప్రస్తావించారన్నారు. మనం పూజించేది దుర్గాదేవిని. ప్రతి మహిళను తాను అలా దుర్గాదేవిగా చూస్తానని డిప్యూటీ సీఎం తెలిపారు.తల్లి, వదిన దగ్గర ఎన్నో నేర్చుకున్నా.లలితా త్రిపుర సుందరీ దేవిని ప్రార్థిస్తే. మంచి జరుగుతుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. మన దేశంలో, మన సంస్కృతిలో అత్యున్నత గౌరవం స్త్రీకే ఇస్తామని చెప్పుకొచ్చారు. తాను జనసేన పెట్టినప్పుడు ఝాన్సీ వీర మహిళ అని మహిళా విభాగానికి పెట్టాలని నిర్ణయించానని తెలిపారు. సమాజంలో బలమైన మార్పు రావాలంటే మహిళల ద్వారానే సాధ్యం. అందుకే వీర మహిళ విభాగం అని పెట్టానని వెల్లడించారు. 'నేడు మా అమ్మకు బాగోలేదు. బెడ్ రెస్ట్‌లో ఉన్నారు. మాకు మా అమ్మ ఎంత అండగా నిలబడిందో మాకు తెలుసు. నాన్న బదిలీలు కారణంగా అనేక ప్రాంతాలకు వెళ్లినా. కొత్త ప్రదేశంలో మా అమ్మ మాకు అనేక అంశాలు చెప్పేది. ఎవరికీ భయపడకు.. నిలబడు. పది దెబ్బలు తిన్నా.. ఎదురు తిరిగి ఒక్క దెబ్బ కొట్టు అని మా అమ్మ చెప్పిన మాట ఇది. సగటు భారతీయ మహిళల ఆలోచనలు ఎప్పుడూ ఇలానే ఉంటాయి. అటువంటి తల్లి, మా వదిన దగ్గర నేను పెరిగి ఎన్నో నేర్చుకున్నాను' అంటూ గుర్తుచేసుకున్నారు. పుస్తక పఠనం ద్వారా. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని తెలిపారు. ఉమెన్ ఎమ్‌పవర్‌మెంట్ అంటే.. ఉదాహరణ ఈ పుస్తకం రాసిన లక్ష్మీ అని వెల్లడిం చారు. ఈ పుస్తకం కూడా ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతుందనే నమ్మకం ఉందన్నారు. మండలి బుద్ద ప్రసాద్ చేతుల మీదుగా ఈ పుస్తకం ఆవిష్కరింప చేయడం గౌరవమని భావించినట్లు తెలిపారు. మంత్రి సత్య కుమార్‌కు తెలుగు భాష, సాహిత్యంపై మంచి పట్టు ఉందని ఈరోజే తెలుసుకున్నానని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అందుబాటులోకి వచ్చినా.. పుస్తక పఠనం ద్వారా మరింత విజ్ఞానం వస్తుందనేది నిజమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, పలువురు సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

## కల్తీ మద్యానికి మూల విరాట్ జగన్



**శ్రీకాకుళం, అక్టోబర్ 11:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డివి వింత పోకడలని... చిల్లర వ్యక్తులులాగా ప్రవర్తించారని మండిపడ్డారు. గడిచిన 75 ఏళ్ళ భారత చరిత్రలో కల్తీ మద్యానికి మూల విరాట్ జగన్ అని అన్నారు. కల్తీ మద్యాన్ని ప్రవేశ పెట్టింది జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలోనే అని వ్యాఖ్యలు చేశారు. కల్తీ మద్యానికి సూత్రధారి ఎక్కడ అంటే తాడేపల్లి పాలస్ అని అన్నారు. కల్తీ మద్యం అమ్మించి వేలాది రూపాయలు దోపిడి చేశారని.. వాటితో షెల్ కంపెనీల ద్వారా వ్యాపారం చేశారని... మనీ లాండరింగ్ చేశారని ఆరోపించారు. దమ్ముంటే కల్తీ మద్యంపై చర్చకు రావాలని జగన్‌కు ఎమ్మెల్యే సవాల్ విసిరారు. వారిని ప్రోత్సహించింది జగన్ నేరస్తుల అడ్డా వైసీపీ అని. నేరస్థులకు పేటెంట్ వైసీపీ నాయకులని.. దానికి గౌరవ అధ్యక్షుడు జగన్ అంటూ వ్యాఖ్యాలు చేశారు. కల్తీ మద్యాన్ని తయారు చేసి అమ్మినవాళ్ళకి సీట్లు ఇచ్చి, పదవులు ఇచ్చిన కల్తీ పార్టీ వైసీపీ అంటూ దుయ్యబట్టారు. కల్తీ మద్యంలో ఉన్న కుట్రదారులను ప్రోత్సహించింది జగన్ అని ఆరోపించారు. వైసీపీ హయాంలో మల్లాది విష్ణు బార్‌లో కల్తీ మద్యం తాగి చనిపోతే వారికి పదవులు ఇచ్చారని... తమరి హయాంలో జరిగిన కల్తీ మద్యం కేసు వాస్తవం కాదా అని జగన్‌ను ప్రశ్నించారు కూన రవికుమార్. వైసీపీ హయాంలో అమ్మిన మద్యంలో క్రిమిసంహారక మందులున్నాయని అమెరికా, ఇతర ప్రయోగ శాలల్లో జరిగిన పరిశోధనల్లో సర్టిఫికెట్స్ వచ్చాయని వెల్లడించారు. అవి తాగి లక్షలాది మంది ప్రాణాలు పోయాయన్నారు. లక్షలాది మందికి కాళ్లు, చేతులు చచ్చుబడిపోయాయని తెలిపారు.జగన్‌కు సీఎంగా అర్హత లేదు.జగన్ కల్తీ మద్యం వల్ల ప్రతి గ్రామంలో కిడ్నీ పేషెంట్‌లు ఉన్నారని.. రాష్ట్రంలో కిడ్నీ పేషెంట్లు ఎక్కువ అయ్యారన్నారు. ఇవి నిరూపించటానికి తాను సిద్ధంగా ఉన్నానని.. జగన్ మోహన్ రెడ్డికి దమ్ముందా అంటూ ఛాలెంజ్ విసిరారు. కల్తీ మద్యం, మాదక ద్రవ్యాలు, గంజాయి అమ్మకాలు జరిపిన పార్టీ వైసీపీ అంటూ విరుచుకుపడ్డారు. జగన్‌కు అవినీతి, దోపిడి, అరాచకాలపైనే ప్రణాళిక అంటూ కామెంట్స్ చేశారు. జగన్‌కు సీఎంగా చేసే అర్హత లేదన్నారు. ప్రజల ఆరోగ్యం ముఖ్యం.తమ ప్రభుత్వం కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతోందని అన్నారు. పోలీసులకు స్పష్టమైన ఆదేశాలిచ్చి కల్తీ మద్యాన్ని నిర్మూలించామని నిరూపించింది తమ పార్టీ అని చెప్పుకొచ్చారు. కల్తీ మద్యం తయారీలో తమ పార్టీ నాయకుడు ఉన్నాడని తెలిస్తే వెంటనే సస్పెండ్ చేశామని వెల్లడించారు. బెల్ట్ షాపులపై ఈ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని. ప్రజల ఆరోగ్యం ముఖ్యమని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మద్యంపై 13 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని. జిన్ను,రమ్ము, విస్కీలపై 9 రకాలు పరీక్షలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.జగన్ హయాంలో ఒక్క పరీక్ష అయినా చేశారా. దొంగే దొంగ దొంగ అన్నట్టు ఉంది జగన్ మోహన్ రెడ్డి మాటలు అంటూ ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వ కాలంలో జరిగిన వాటికి సమాధానం చెప్పి అప్పుడు చర్చకు వస్తే తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. 'కల్తీ మద్యం కేసులో నువ్వాక ముద్దాయివి నువ్వు కల్తీ మద్యంపై విచారణను కోరుతవా' మిథున్ రెడ్డిపై కూడా కూన రవికుమార్ విరుచుకుపడ్డారు.

## జగన్ స్కాంలు ఏపీ నుంచి ఆఫ్రికా వరకు



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై తెలుగుదేశం రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ ప్రభుత్వం కమీషన్లు తీసుకుందని ఆరోపించారు. పీపీపీ విధానంతో మెడికల్ సీట్లు అధికంగా వస్తాయని వివరించారు. జగన్ అనేక ప్రాజెక్టులకు పీపీపీ విధానం అమలు చేశారని గుర్తుచేశారు. ఇవాళ(శనివారం) రాజమండ్రిలో మీడియాతో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో పేదలకు రూ.25 లక్షలు ఇన్సూరెన్స్ ఇస్తున్నామని ప్రకటించారు. జగన్ అండ్ కో శాడిస్టు మనస్తత్వంతో వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి.ఏపీ అసెంబ్లీలో ప్రతిపక్షం లేకపోయినా ప్రతిపక్ష బాధ్యతను తాము తీసుకుని ప్రజా సమస్యలపై మాట్లాడుతున్నామని చెప్పుకొచ్చారు. అవగాహన లేని వైసీపీ నేతలు వక్రభాష్యం చెబుతున్నారని విమర్శించారు. జగన్ పరిపాలన నిర్మాణాత్మకంగా జరుగలేదని ఎద్దేవా చేశారు. జగన్ ఎందుకు అసెంబ్లీకి రావట్లేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీకి జగన్ వచ్చి మాట్లాడవచ్చు కదా అని హితవు పలికారు. చేతకాని దద్దమ్మలు రెండు పార్టీల మధ్య చిచ్చు పెడుతున్నారని ఫైర్ అయ్యారు. జర్నలిస్టు సమస్యల మీద అసెంబ్లీలో తాము మాట్లాడుతున్నామని.. మెడికల్ కాలేజీల కోసం మాట్లాడితే వైసీపీ నేతలు సోషల్ మీడియాలో అసభ్యంగా తిడుతున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ కుంభకోణాలు ఆంధ్రప్రదేశ్ నుంచి ఆఫ్రికా వరకు చేరాయని ఎద్దేవా చేశారు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి.జగన్ అండ్ కో ఇతర దేశాల్లో కూడా ఏపీ పరువు తీశారని విమర్శించారు. జైలు నుంచి విడుదలైన వైసీపీ నేతలను హీరోలంటూ ఊరేగింపులు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీ లాగా తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టలేదని చెప్పుకొచ్చారు. జగన్ దోచుకున్న సొమ్ముతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని సెటైర్లు గుప్పించారు. జగన్ లాగా అబద్ధాలు చెప్పి తాము పబ్బం గడుపుకోవటం లేదని చెప్పుకొచ్చారు. చిరంజీవి, బాలకృష్ణ, పవన్ కల్యాణ్‌లు పెద్ద నటులని.. వాళ్లందరూ మిత్రులని తెలిపారు. జగన్ పాలనలో సినిమా హీరోలను అవమానించారనే అంశంపైనే అసెంబ్లీలో చర్చ జరిగిందని గుర్తుచేశారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులకి జగన్ ఐదేళ్లపాటు బకాయిలు చెల్లించకపోతే.. అప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో ఏపీ దివాలా తీసిందని విమర్శించారు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి.మెడికల్ కాలేజీల కోసం వైసీపీ నేతలు ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటని ఆక్షేపించారు. మెడికల్ కాలేజీలకు రూ.7,500 కోట్లు అవసరమైతే.. వైసీపీ హయాంలో ఒక్క రూపాయి కూడా ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. మెడికల్ కాలేజీలను వైసీపీ పునాదుల్లోనే వదిలేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏం చెప్పిందో అదే చేస్తోందని స్పష్టం చేశారు. తమ పాలనలో పలు అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి చూపిస్తామని ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే మెడికల్ కాలేజీలకు తమ ప్రభుత్వం పీపీపీ విధానం అమలు చేస్తోందని స్పష్టం చేశారు. కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలకు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కోరారు.

## బజారురౌడీలా పేర్నినాని తీరు



**విజయవాడ, అక్టోబర్ 11:** మాజీ మంత్రి పేర్నినానిపైమంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బందరులో ఓటమికి పేర్ని నాని మతిస్థిమితం కోల్పోయి బజారు రౌడీలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ఒకప్పుడు ప్రజా ప్రతినిధి అనే విచక్షణ మరిచి పశువు కంటే హీనంగా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. కల్తీ మద్యం కేసులోనే పేర్ని నాని అరెస్టై జైలుకెళ్లిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. బందరులో తెలుగుదేశం నాయకుల్ని తాను కంట్రోల్ చేస్తున్నా కాబట్టి పేర్ని నాని ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు తమకు నేర్పిన క్రమశిక్షణ కారణంగానే తెలుగుదేశం శ్రేణులు సంయమనం పాటిస్తున్నారని వెల్లడించారు.టీడీపీ నాయకులు ఎక్కడ కంట్రోల్ తప్పుతారో అనే భయంతో వారిని రోజూ సముదాయించాల్సి వస్తోందన్నారు. ఇదే తీరు కొనసాగితే పేర్ని నాని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. టీడీపీ శ్రేణులతో తన్నులు తిని సానుభూతి పొందాలని పేర్ని నాని భావిస్తున్నాడేమో అంటూ ఎద్దేవా చేశారు. పేర్ని నాని ఆగడలపై న్యాయ సలహా తీసుకుని చట్టపరంగా ముందుకెళ్తున్నామన్నారు. అతని అసత్య ప్రచారాలపై పరువు నష్టం దావా కూడా వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.కల్తీ మద్యంపైమొలకల చెరువు కల్తీ మద్యంపై పూర్తి విచారణ జరుగుతోందని తెలిపారు. 20 మందిలో 14 మందిని అరెస్టు చేశామని.. జనార్ధన్‌ను కూడా కష్టడిలోకి తీసుకున్నామన్నారు. కల్తీ మద్యానికి లింక్‌లో ఉన్న వైన్ షాపును సీజ్ చేశామని తెలిపారు. బెంగళూరు, ఏపీ రాష్ట్రాలలో నాలుగు టీంలు పెట్టామని. ప్రతీ షాపుకు క్లియర్ ఇన్‌స్ట్రక్షన్లు ఇచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

## అలా ఉంటే జగన్ తట్టుకోలేడు పల్లా షాకింగ్ కామెంట్స్



**అమరావతి, అక్టోబర్ 11:** కూటమి ప్రభుత్వం మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... విశాఖపటం దేశంలో అతిపెద్ద డేటా వ్యాలీగా మారుతుందని అన్నారు. విశాఖపట్నం వరల్డ్ డేటా సెంటర్‌గా మారబోతుందని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడి దారులు వైసీపీ నాయకుల వల్ల భయపడిపోతున్నారని మండిపడ్డారు. 2047 లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వెల్లడించారు. పెట్టుబడిదారుల్లో వైసీపీ నాయకులు భయాందోళనలు పుట్టిస్తున్నారని అన్నారు. మెడికల్ కాలేజీలు, స్టీల్ ప్లాంట్ ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేట్‌పరం కావని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీలు పూర్తి కావాలంటే 7,300 కోట్ల రూపాయలు కావాలన్నారు.కాలేజీలను పూర్తి చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వైసీపీపై ఫైర్ అయ్యారు. పీపీపీ విధానం వల్ల ఎవరికి నష్టం జరగదన్నారు. లిక్కర్ వ్యవహారంలో తాము ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని అన్నారు. గత పాలకులు చేసిన పాపాలే ఇప్పుడు శాపాలయ్యాయని విమర్శించారు. అక్రమ లిక్కర్ వ్యవహారంలో ఎంతటి వారున్నా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బొత్స సత్యనారాయణ అంటే తమకు ఎనలేని గౌరవం ఉందని.. బొత్సకు జగన్ వల్లే ప్రాణహాని ఉందన్నారు. కూటమి నాయకుల నుంచి కానీ.. ప్రభుత్వం వల్ల కానీ బొత్స కి ఎటువంటి హాని లేదని తెలిపారు. ఇటీవల కాలంలో శాసనమండలిలో బొత్స సత్యనారాయణ బాగా ఫోకస్ అవుతున్నారని చెప్పారు. బాబాయ్‌ను ఎవరు చంపారో అందరికీ తెలుసని అన్నారు. తనని దాటి వెళ్లిపోతున్నారంటే జగన్ తట్టుకోలేరంటూ పల్లా శ్రీనివాస్ వ్యాఖ్యలు చేశారు.

TO-DAY TELANGANA తెలంగాణ

# రాహుల్‌కు నోబెల్ శాంతి బహుమతి : కాంగ్రెస్ నేత



**న్యూఢిల్లీ, అక్టోబర్ 11:** వెనిజులాలాలూ శాంతి ప్రక్రియ నెలకొల్పే క్రమంలో ప్రజాస్వామ్య హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రతిపక్ష నేత, కార్యకర్త మరియా కొరినా మచాడో నోబెల్ బహుమతికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. అయితే ఆమెకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీకి సారూప్యత ఉందని కాంగ్రెస్ పార్టీ నేత సురేంద్ర సింగ్ రాజ్‌పుట్ అభిప్రాయ పడ్డారు.వెనెజువెలాలో ఆమె ప్రజాస్వామ్య హక్కుల కోసం పొరాటం చేస్తే.. భారత్‌లో రాజ్యాంగాన్ని రక్షించేందుకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఆయన సైతం ఈ శాంతి బహుమతికి అర్హుడని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి లోక్ సభ స్థానం నుంచి ఆయన గెలుపొందా రన్నారు. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సురేంద్ర సింగ్ రాజ్‌పుట్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.రాజ్యాంగంపై దాడంటూ.ప్రధాని నరేంద్ర మోదీతోపాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అంతం చేసేందుకు కుట్రలు చేస్తోందని రాహుల్ గాంధీ విమర్శిస్తున్నారు. వివిధ సందర్భాల్లో పలు వేదికపై నుంచి ఆయన ఈ తరహా విమర్శలు సంధిస్తున్నారు. అలాగే ప్రజల ప్రజాస్వామ్య హక్కులతోపాటు భారత రాజ్యాంగాన్ని సైతం రక్షించేందుకు తాను యుద్ధం చేస్తున్నట్లు ఇప్పటికే పలుమార్లు రాహుల్ గాంధీ ప్రకటించిన విషయం విదితమే.రాహుల్ వ్యాఖ్యలు.. తొసిపుచ్చిన బీజేపీ అయితే రాహుల్ గాంధీ చేసిన ఈ ఆరోపణలను బీజేపీ ఇప్పటికే తోసిపుచ్చింది. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడైన రాహుల్ గాంధీ భారత వ్యతిరేక శక్తుల జెండా మోసే వ్యక్తిగా అభివర్ణించింది. ఆయన స్వభావమే అంత అని బీజేపీ ఇప్పటికే వివరించింది.

# ఉన్నత విద్యాశాఖపై గవర్నర్ ఒత్తిడి తెస్తున్నారు



**చెన్నై:** రాష్ట్రంలో ఉన్నత విద్యా శాఖపై గవర్నర్ ఒత్తిడి తెస్తున్నారని ఉన్నత విద్యాశాఖ మంత్రి కొవి చెళియన్ ఆరోపించారు. తిరుచ్చిలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ... విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అధికంగా ప్రొఫెసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొనడం అర్థ రహితమన్నారు. డీఎంకే అధికారం చేపట్టిన తర్వాత 2,700కు పైగా గౌరవ ప్రొఫెసర్లు, 2,700కు పైగా శాశ్వత ప్రొఫెసర్లుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అందువల్ల ఖాళీలు అన్న మాటకు స్థానం లేదన్నారు.విశ్వవిద్యాలయాలు ఆమోదించిన వేతనాలతో పాటు, ఆర్థిక వనరులు లేని కొన్ని కళాశాల ప్రొఫెసర్లకు వేతనాలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టులకు గవర్నర్ అనుమతులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. కుంభకోణంలో కలైంజర్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరిస్తున్నారన్నారు. అలాగే, అన్ని ప్రభుత్వ పథకాలు, బిల్లులను గవర్నర్ అడ్డుకోవడం తమిళనాడులో మాత్రమే జరుగుతోందని మంత్రి చెళియన్ విమర్శించారు.

# మాజీసీఎం ఈపీఎస్ సంచలన కామెంట్స్



**చెన్నై:** ప్రజాస్వామ్యంపై అధికార డీఎంకేకు నమ్మకం లేదని, అందువల్లే ఎన్నికల హామీలు విస్మరించి అవినీతి పాలన సాగిస్తోందని మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామిఆరోపించారు. 'మక్కలై కాప్పోం...తమిళగత్తై మీడ్పోం' నినాదంతో ఈపీఎస్ చేపట్టిన ప్రచార యాత్ర శుక్రవారం సాయంత్రం ఈరోడ్ జిల్లాలోని మొడ కుర్చి నియోజకవర్గాన్ని చేరుకుంది.అన్నాడీఎంకే మాజీ మంత్రు లు, ఎమ్మెల్యేలు, నిర్వాహకులు, బీజేపీ నేతలు సెంథిల్, సేతురా మన్, టీఎంసీ మాజీ ఎమ్మెల్యే విడియల్ శేఖర్ తదితర నాయకు లు, వేలాది మంది ప్రజలు తరలివచ్చిన రోడ్‌షోలో ఈపీఎస్ మాట్లాడుతూ. ప్రజాస్వామ్యాన్ని విస్మరించిన సీఎం స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వం ఐదవ సంవత్సరంలోకి అడుగు పెట్టిందన్నారు. అయితే, గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 525 హామీలలో 10 శాతం కూడా నెరవేర్చకుండా మోసం చేసిందని ఆరోపించారు.ప్రతిపక్ష నేతగా వ్యవహరించిన స్టాలిన్, తాము అధికారంలోకి వస్తే ఉపాధి హామీ పథకాన్ని 100 రోజుల నుంచి 150 రోజులకు పొడిగించడంతో పాటు కార్మికుల వేతనం కూడా పెంచుతామని ఇచ్చిన హామి నెరవేర్చలేదన్నారు. చెమటోడ్చిన కార్మికులకు వేతనం పంపిణి చేయకుండా మొండి చేయి చూపుతున్నారని విమర్శించారు. 2019లో ఈ పథకంలో పనిచేస్తున్న కార్మికుల వేతనాన్ని పెంచింది అన్నాడీఎంకే ప్రభుత్వమని గుర్తు చేశారు. ఇక ఎప్పుడు ధరలు పెరిగినా, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి తగ్గించే చర్యలు చేపట్టింది కూడా తమ ప్రభుత్వమే అన్నారు.ఈ నాలుగున్నరేళ్లలో టాస్మాక్‌లో రూ.1,000 కోట్ల మేర అవినీతి జరిగిందని ఈడీ ఆరోపించిందని, రోజుకు 1.5 కోట్ల మద్యం సీసాలు విక్రయిస్తూ ఒక్కో దానిపై అదనంగా రూ.10 వసూలు చేస్తున్నా స్టాలిన్ పట్టించుకోవడం లేదన్నారు. బీజేపీతో కూటమి ఏర్పాటు చేయడంతో అన్నాడీఎంకేను చూసి డీఎంకే నేతలు ఆందోళన చెందుతున్నారని విమర్శించారు. వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో సమర్థవంతంగా నడిపించగల నేత లేదని, అవినీతిని ప్రోత్సహించడంతో పాటు పలు పార్టీలు మారిన నేతకు కాంగ్రెస్ రాష్ట్ర పగ్గాలు అప్పచెప్పారని దుయ్యబట్టారు. అన్నాడీఎంకే హయాంలో ఈరోడ్ జిల్లాను మూడు తాలూకా లుగా విభజించి, వనరులు మెరుగుపరచడం వల్ల వ్యవసాయంపై ఆధారపడిన రైతులు ఆర్థికంగా లబ్ధిపొందారన్నారు. మొడకుర్చి నియోజకవర్గానికి రూ.4.5 కోట్లతో కొత్త పరిపాలన భవనం నిర్మించామని, రూ.16 కోట్లతో సిరువాణి తాగునీటి పథకం, రూ.648 కోట్లతో కావేరి సంయుక్త తాగునీటి పథకం, రూ.76 కోట్లతో సాగు కాలువలను నిర్మించామని ఈపీఎస్ గుర్తుచేశారు.

# నా సమయం ఎప్పుడొస్తుందో నాకు తెలుసు



**బెంగళూరు:** కర్ణాటకలో కొద్దికాలంగా ముఖ్యమంత్రి మార్పు జరుగనుందంటూ వస్తున్న ఊహాగానాలపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శనివారంనాడు స్పందించారు. తాను పార్టీకి కట్టుబడి ఉన్నానని, అయితే కొంత మంది దీనిపై గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. నాయకత్వం అంశంపై తానెలాంటి వ్యాఖ్యలు చేసింది లేదని చెప్పారు. తనకెలాంటి తొందర లేదని అన్నారు.'నాయకత్వం అంశంపై నేను ఎప్పుడూ మాట్లాడింది లేదు. కొందరిలో అవగాహనా లోపం ఉంది. మంచి రోజులు రాబోతున్నాయని కొందరు అన్నప్పుడు వేచిచూడండని చెప్పాను. ఆ మాటలపై కొందరు మీడియా వ్యక్తులు గందరగోళం సృష్టిస్తున్నారు. మీరెవరూ గందరగోళానికి గురికావద్దు. నా సమయం ఎప్పుడొస్తుందనేది నాకు బాగా తెలుసు. 2028లో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇక్కడ అధికారంలోకి తీసుకు రావడమే నా పని. అదే నా ప్రాధాన్యత కూడా' అని డీకే చెప్పారు.నాయకత్వ మార్పు కోరుతూ బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తున్న కొందరు కాంగ్రెస్ నేతలను శివకుమార్ ఇటీవల హెచ్చరించారు. సీఎం మార్పు గురించి మాట్లాడే వారికి నోటీసులు ఇవ్వాలని కేపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను ఆదేశించినట్టు ఆయన చెప్పారు. సీఎం పోస్ట్ షేరింగ్‌పై చర్చించాల్సిన అవసరం లేదన్నారు. సిద్ధరామయ్య, తాను కలిసి పనిచేస్తున్నామని, అధిష్ఠానం ఆదేశాలను తాము తు.చ. తప్పకుండా పాటిస్తున్నామని తెలిపారు.

# అందులో మా పాత్ర లేదు మహిళా జర్నలిస్టులపట్ల వివక్షపై కేంద్రం



**ఢిల్లీ :** ఢిల్లీ లోని ఆఫ్ఘనిస్థాన్ రాయబార కార్యాలయంలో శు క్రవారం జరిగిన ప్రెస్ మీట్ కు మహిళా జర్నలిస్టులను అనుమ తించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారత పర్యటనలో ఉన్న ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ ఈ ప్రెస్‌మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్ మీట్ కోసం వచ్చిన మహిళా జర్నలిస్టులను లోపలికి అనుమతి ంచలేదు. దాంతో కేంద్ర ప్రభుత్వంపై సోషల్ మీడియాలో, బయట విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళలను అవమాని స్తుంటే కేంద్రం ఏంచేస్తోందని విపక్ష పార్టీల నేతలు, నెటిజన్‌లు మండిపడుతున్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.దాంతో ఈ అంశంపై కేంద్ర సర్కారు స్పందించింది. మహిళా జర్నలిస్టులను ప్రెస్ మీట్‌కు అనుమతించకపోవడంలో మా పాత్ర ఏమీ లేదని స్పష్టం చేసింది. ప్రెస్ మీట్‌కు జర్నలిస్టులను ఆహ్వానించే బాధ్యతను ముంబైలోని ఆఫ్ఘనిస్థాన్ కాన్సూల్ జనరల్ తీసుకున్నారని భారత విదేశాంగ శాఖ తెలిపింది. తమ దేశానికి చెందిన విదేశాంగ మంత్రి భారత పర్యటన నేపథ్యంలో ఆయన ఢిల్లీకి వచ్చారని పేర్కొంది.కాగా ప్రతిపక్షాలు కూడా ప్రెస్ మీట్‌కు మహిళా జర్నలిస్టులకు అనుమతి నిరాకరించడాన్ని తీవ్రంగా తప్పుపడు తున్నాయి. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ కూడా ఈ అంశంపై స్పందించారు. 'బహిరంగ కార్యక్రమానికి మహిళా జర్నలిస్టులకు అనుమతి నిరాకరించడాన్ని మీరు ఎలా సమర్థిస్తారు..?' అని ఆయన ప్రధాని మోదీని ప్రశ్నించారు. ప్రధాని దేశంలోని ప్రతి మహిళతో 'మీకు అండగా నిలబడట ంలో నేను బలహీనుడను' అని చెప్పాలని సూచించారు.'ప్రధాని మోదీకి ఎన్నికలప్పుడే మహిళలు, మహిళల హక్కులు గుర్తుకొస్తాయా?' అని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. ఇలాంటి సమయంలో ప్రధాని మౌనంగా ఉండటం 'నారీ శక్తి' అంటూ ఆయన నినాదాలను బలహీనం చేస్తున్నాయని విమర్శించారు.

# సోమవారం అభ్యర్థులను ప్రకటిస్తా ఆ రోజంతా జోర్దార్ ఉంటుంది




**బిహార్:** అసెంబ్లీ ఎన్నికల కోలాహాలం మరింత ఊపందుకుంటున్నది. ప్రధాన పార్టీలతోపాటు చిన్నాచితకా పార్టీలు కూడా ఎన్నికల కోసం సన్నద్ధం కావడంలో బిజీబిజీగా ఉన్నాయి. ప్రధాన పార్టీలైతే ఏకంగా ప్రచారాలే మొదలుపె ట్టాయి. ఈ క్రమంలో ఇటీవల ఆర్జేడీ నుంచి, లాలూ కుటుంబం నుంచి బహిష్కరణకు గురై, జన్‌శక్తి జనతాదళ్ పేరుతో కొత్త పార్టీని స్థాపించిన తేజ్ ప్రతాప్ యాదవ్ స్పందించారు.తాను స్థాపించిన జన్‌శక్తి జనతాదళ్ పార్టీకి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోం దని తేజ్‌ప్రతాప్ యాదవ్ అన్నారు. ఎలాంటి ఆహ్వానం లేకున్నా చాలా మంది స్వచ్ఛందంగా వచ్చి తన పార్టీలో చేరుతున్నారని అన్నారు. తాను ఎల్లుండి (సోమవారం) జన్‌శక్తి జనతాదళ్ పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తానని, ఆ రోజంతా జోర్దార్‌గా ఉంటదని చెప్పారు. తాను మహువా నియోజకవర్గం నుంచి బరిలో దిగనున్నట్లు తెలిపారు.

# కోల్డ్రిఫ్ దగ్గుమందు అమ్మకాలపై ఢిల్లీలో బ్యాన్



**న్యూఢిల్లీ:** తమిళనాడుకు చెందిన శ్రీసన్ ఫార్మసిట్యుకల్స్ కంపెనీ ఉత్పత్తి చేస్తున్న కోల్డ్రిఫ్ దగ్గముందు అమ్మకాలపై తాజాగా ఢిల్లీ సర్కారు నిషేధాన్ని ప్రకటించింది. కోల్డ్రిఫ్ సిరప్ బాటిళ్లను పంపిణీ చేయరాదు అని, అమ్మరాదు అని ఢిల్లీ ప్రభుత్వం బ్యాన్ విధించింది. చిన్నపిల్లలకు వాడే కోల్డ్రిఫ్ దగ్గుమందులో డైఇథనాల్ గ్లైకాల్46.28 అనే హానికరమైన రసాయనం ఉన్నట్లు గుర్తించారు. మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో కోల్డ్రిఫ్ దగ్గుమందు వాడడం వల్ల సుమారు 22 మంది చిన్నపిల్లలు మృతిచెందిన విషయం తెలిసిందే.ఆ ఘటన చోటుచేసుకున్న నేపథ్యంలో పలు రాష్ట్రాలు ఇప్పటికే ఆ మందును బ్యాన్ చేశాయి. సిరప్‌ను వాడడం వల్ల మధ్యప్రదేశ్‌లో చిన్నారులు కిడ్నీ ఫెయిల్యూర్‌తో బాధపడ్డారు. డైఇథనాల్ గ్లైకాల్ అధిక మోతాదులో ఉందని, ఆ హానికరమైన రసాయనం వల్ల కిడ్నీలు దెబ్బతినే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. డీఈజీ వల్ల కడుపు నొప్పి, వాంతులు, డయేరియా, మూత్ర విసర్జనలో ఇబ్బంది, తలనొప్పి, మానసిక స్థితి ఆందోళకరంగా మారేటువంటి పరిస్థితులు ఉత్పన్నం అవుతాయి.చిన్న పిల్లలో ఈ మందు వల్ల ముఖ్యంగా కిడ్నీలు దెబ్బతినే అవకాశం ఉన్నది. దగ్గు మందులు ఉత్పత్తి చేస్తున్న అన్ని ఫార్మసీ కంపెనీలకు ఢిల్లీ సర్కారు ఆదేశాలు జారీ చేసింది. మందుల ఉత్పత్తికి వాడే ముడిసరుకులను పరీక్షించాలని తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ఉన్న కెమిస్టులు, సప్లయర్ల నుంచి ర్యాండమ్‌గా శ్యాంపిళ్లను సేకరిస్తున్నది.

# హర్యానా డీజీపీ ఆత్మహత్య ఎస్పీపై వేటు



**హర్యానా :**అదనపు డీజీపీ వై పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై దర్యాప్తును అధికారులు వేగవంతం చేశారు. ఇప్పటికే ఆ రాష్ట్ర డీజీపీ శత్రుజీత్ సింగ్ కపూర్, హర్యానా సీనియర్ పోలీసు అధికారి, రోహ్తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాలపై కేసు నమోదైన విషయం తెలిసిందే. తన భర్త ఆత్మహత్యకు వీరిద్దరూ ప్రేరేపించారని ఆరోపిస్తూ పూరన్ కుమార్ భార్య, ఐఏఎస్ అధికారి అన్మీత్ కుమార్ చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు వారిపై కేసులు బుక్ చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎస్పీపై అధికారులు వేటు వేశారు. ఆయన్ని పదవి నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆయన స్థానంలో రోహ్తక్ ఎస్పీగా సురేందర్ సింగ్ భోరియాని నియమించారు.ఈనెల 7న (మంగళవారం) చండీగఢ్‌లోని సెక్టార్ 11లోగల తన నివాసంలో కుర్చీలో కూర్చుని సర్వీస్ రివాల్వర్‌తో పేల్చుకుని పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నారు. వీలునామాతోపాటు ఓ సూసైడ్ నోట్‌ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సూసైడ్ నోట్‌లో ఉద్యోగానికి సంబంధించి తాను ఎదుర్కొంటున్న సమస్యలు, అసంతృప్తిని ఆయన ప్రస్తావించారు. తన భర్త ఆత్మహత్యకు డీజీపీ, ఎస్పీ ప్రేరేపించారని ఆరోపిస్తూ పూరన్ కుమార్ భార్య, ఐఏఎస్ అధికారి అన్మీత్ కుమార్ గురువారం ఫిర్యాదు చేశారు. భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్)లోని సెక్షన్ 108 కింద ఆమె తన ఫిర్యాదును అందచేశారు. ఆత్మహత్యకు ప్రేరేపించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్ట నిబంధనలు కూడా ఈ సెక్షన్‌లోకి వస్తాయి. తన ఫిర్యాదుపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధ్యులైన ఇద్దరు సీనియర్ అధికారులను అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# విపక్ష గొంతు నొక్కే కుట్రగా ఎస్ పీ ఫైర్



**ఉత్తర్‌ప్రదేశ్ :**సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ అధికారిక ఫేస్‌బుక్ ఖాతాను మెటా సస్పెండ్ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా పోస్టులు పెట్టారని అఖిలేశ్ ఫేస్‌బుక్ ఖాతా సస్పెండ్ చేసింది. ఫేస్‌బుక్‌లో అఖిలేశ్?ను 80 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. అఖిలేశ్ ఖాతాను సస్పెండ్ చేయడంపై ఆ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది విపక్షం గొంతు నొక్కే చర్యగా అభివర్ణించింది. ఈ సందర్భంగా బీజేపీ ప్రభుత్వంపై ఎస్‌పీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రతిపక్షాల గొంతును అణచివేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని సోషల్ మీడియా వేదికగా మండిపడ్డారు. సమా జ్‌వాదీ పార్టీ నాయకుడు ఫక్రుల్ హసన్ చాంద్ ఈ సస్పెన్షన్‌ను ప్రజాస్వా మ్యంపై దాడిగా అభివర్ణించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. యూపీలో బీజేపీ ప్రభుత్వం అప్రప్రకటిత ఎమర్జె న్సీని అమలు చేస్తోందని మండిపడ్డారు. తద్వారా ప్రతిపక్షాల గొంతును అణచివేయాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. అయినప్పటికీ బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను సమాజ్‌వాదీ పార్టీ వ్యతిరేకిస్తూనే ఉంటుందని చాంద్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంఈ ఘటనపై సమాజ్‌వాదీ పార్టీ జాతీయ కార్యదర్శి రాజీవ్ రాయ్ తీవ్రంగా స్పందించారు. దేశ పార్లమెంటులో మూడో అతిపెద్ద పార్టీ నాయకుడు, మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ ఖాతాను ఫేస్‌బుక్ ఖాతాను బ్లాక్ చేయడం అనేది ఖండించాల్సిన విషయం మాత్రమే కాదని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. పాలకపక్షం (బీజేపీ) ఆదేశాల మేరకే ఇది జరిగితే అది పిరికితనానికి సంకేతమన్నారు. ఎటువంటి నోటీసు లేకుండా ఖాతాను సస్పెండ్ చేయడాన్ని ఎస్‌పీ ఎమ్మెల్యే పూజా శుక్లా, మరో నేత పవన్ పాండే విమర్శిం చారు. ఈ విషయంలో ఫేస్ బుక్ హద్దులు దాటిందన్నారు. ఇది కేవలం ఒక సాధారణ ఖాతా కాదని, కోట్లాది మంది ప్రజల గొంతు అయిన అఖిలేశ్ యాదవ్ ఖాతా అని వారు పేర్కొన్నారు. ఫేస్‌బుక్ తన హద్దులను గుర్తుంచుకోవాలని హితవు పలికారు. మరోవైపు బీజేపీ ప్రభుత్వం అఖిలేశ్ ఫేస్‌బుక్‌ను సస్పెండ్ చేసిందని ఆరోపణలను సంబంధిత వర్గాలు తోసిపుచ్చాయి. ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా ఈ చర్య తీసుకుందని, ఇందులో ప్రభుత్వానికి ఎటువంటి పాత్ర లేదని తెలిపాయి. అయితే హింసాత్మక, లైంగిక పోస్ట్ చేశారనే ఆరోపణలతోనే అఖిలేశ్? ఫేస్?బుక్? పేజీని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నాయి. అఖిలేశ్? యాదవ్ ఈ అధికారిక ఖాతా నుంచే ఆయన నిత్యం పోస్టులు చేస్తారు. నిబంధనలకు విరుద్ధంగా పోస్టులు పెట్టారనే కారణంతో అఖిలేశ్ ఫేస్‌బుక్ ఖాతా శుక్రవారం సాయంత్రం సస్పెండ్ అయినట్టు తెలుస్తోంది. అయితే దీనిపై అఖిలేశ్ యాదవ్, సమాజ్? వాదీ పార్టీ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# తీవ్ర వాతావరణం కారణంగా ఇద్దరు ఆర్మీ కమాండోలు మృతి

**శ్రీనగర్:** తీవ్ర వాతావరణం కారణంగా ఇద్దరు ఆర్మీ కమాండోలు మరణించారు. అదృశ్యమైన ఆర్మీ జవాన్ల కోసం గత రెండు రోజులుగా వెతికారు. చివరకు మంచులో కప్పి ఉన్న ఆ సైనికుల మృతదేహాలను గుర్తించారు. జమ్ముకశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చినార్ కార్ప్స్ ఎలైట్ పారామిలిటరీ యూనిట్‌కు చెందిన లాన్స్ హవిల్దార్ పలాష్ ఘోష్, లాన్స్ నాయక్ సుజయ్ ఘోష్ ఉగ్రవాద నిరోధక ఆపరేషన్‌లో పాల్గొన్నారు.కాగా, అక్టోబర్ 6 అర్ధరాత్రి దాటిన తర్వాత కోకెర్నాగ్‌లోని కిష్త్వార్ రేంజ్‌లో ఉగ్రవాదుల ఉనికి గురించి ఆర్మీకి సమాచారం అందింది. దీంతో అహ్లాన్ గడోల్ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా లాన్స్ హవిల్దార్ పలాష్ ఘోష్, లాన్స్ నాయక్ సుజయ్ ఘోష్ అదృశ్యమయ్యారుదురయ్యాయి. గురువారం ఒక సైనికుడి మృతదేహం కనిపించగా, శుక్రవారం మరొకరిది లభించింది.

# చేపలను మింగుతున్న కాలుష్యం !




పరిశ్రమల కాలుష్యం నదులను, చెరువులను, చివరకు సముద్రాన్ని కూడా కలుషితం చేస్తోంది. మన జీవితాలు ఏమయితేనేమి అన్న ధోరణిలో పరిశ్రమల యజమానులు కాలుష్యాన్ని విచ్చలవిడిగా వెదజల్లుతున్నారు. ఒకప్పుడు పటాన్ చెరువు కాలుష్యంపే ఏళ్లుగా పోరాటాలు జరిగాయి. తరవాత ఎల్‌బినగర్ సిరిస్ కంపెనీ కాలుష్యంపైనా పోరాటాలు సాగాయి. హుస్సేన్ సాగర్ కాలుష్యం అలాగే ఉండిపోయింది. కొబ్బరినీళ్లలా హుస్సేన్ సాగర్ నీళ్లను చేస్తానన్న కెసిఆర్ కూడా పట్టించుకోలేదు. ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరించినా అడుగులు పడడం లేదు. ఇప్పుడు ఉప్పాడ కాలుష్యం పై మత్స్యకారులు పోరాటం చేస్తున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ గట్టిగానే స్పందించారు. అయితే ఆయన పట్టుదల ఎంతవరకు అన్నది తేలాల్సి ఉంది. పట్టుదలతో కాలుష్యాన్ని అరికట్టగలిగితే చిరస్థాయిగా నిలిచిపోతారు. సముద్రాన్ని కాపాడుకున్నవారం అవుతాం. అలాగే విశాఖలో సముద్రజలాల కాలుష్యం కూడా ఇంతకుమించి ఉంది. వీటిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై కాలుష్య నియతం÷-రణ అధికారులతో పవన్ కళ్యాణ్ చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట..మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కళ్యాణ్ తెలుసు కున్నారు. దీనిపై ఎలాంటి అడుగులు వేస్తారన్నది ఇప్పుడు అందరి దృష్టి ఉంది. నిజానికి ఉప్పాడ తీరంలో ఉంటున్న వారంతా



సముద్రాన్నే నమ్ముకుని చేపల వేట ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్న మత్స్యకారులు. ఏళ్ల తరబడి వేటే ఆధారంగా జీవిస్తున్నారు. వీరి ఉపాధికి ఫార్మా కంపెనీలు గండి కొడుతున్నాయి. ఈ పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడంతో చేపల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతోంది. కాకినాడ జిల్లా కెఎస్‌ఇజడ్ పరిధిలో లైఫిజ్, అరబిందో ఫార్మా కంపెనీల నుంచి వచ్చే వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెట్టేందుకు యు.కొత్తపల్లి మండలంలో కోనపాపపేట, తొండంగి మండలం పెరుమల్లపురం మధ్యలో మూడు కిలోమీటర్ల పొడవున భారీ పైపు లైన్‌ను రెండేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. దీనిద్వారా ఫార్మా వ్యర్థాలు, విషపూరిత జలాలను శుద్ధి చేయకుండా సముద్రంలోకి నేరుగా విడుదల చేస్తున్నారు. అరబిందో పరిశ్రమ నుంచి కూడా భారీ పైపులైను ద్వారా వ్యర్థాలను సముద్రంలోకి విడిచి పెడుతున్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం చేపల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. నిర్వహణ ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఫార్మా కంపెనీలు, తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న హేచరీల ద్వారా రసాయనిక జలాలు, ఇతర వ్యర్థాలు సముద్రంలోకి వదిలేస్తున్నారు. దీనివల్ల చేపలు దూరంగా వెళ్లిపోయాయి. కొన్ని చేపలు చనిపోతున్నాయి. పరిశ్రమల కాలుష్యంపై వైసిపి హయాం నుంచీ పోరాటం చేస్తున్నారు.. ఎవరూ పట్టించుకోవట్లేదు. ప్రభుత్వం మారిన తర్వాతైనా న్యాయం జరుగుతుందని ఆశించారు. వ్యర్థాలను శుద్ధి చేసిన తర్వాతే వ్యర్థాలను సముద్రంలోకి వదలాలని కోరుతున్నారు. యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ నుంచి తొండంగి మండలం అద్దారిపేట వరకు సుమారు 32 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉంది. ఈ రెండు మండలాల్లో 18 గ్రామాలకు చెందిన దాదాపు 50 వేల మంది మత్స్యకారులు చేపల వేటే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఫార్మా కంపెనీల వ్యర్థాల వల్ల చేపలు చనిపోతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. మూడేళ్ల నుంచి చేపల ఉత్పత్తి తగ్గిపోయిం దని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో చిన్నబోటుపై వేటకు వెళ్తే రోజుకు రూ.5 వేల నుంచి రూ.8 వేల విలువైన మత్స్య సంపద దొరికేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని చెబుతున్నారు. ఒక్కసారి వేటకు వెళ్తే చిన్నబోటుకు రూ.2 వేలు, పెద్ద బోటుకు రూ.25 వేల నుంచి రూ.30వేల వరకూ ఆయిల్‌కు ఖర్చవుతుందని తెలిపారు. పెద్ద బోట్లలో 12 మంది వరకూ వేటకు వెళ్తారని, 15 రోజుల వరకూ సముద్రం లోనే ఉండాల్సి ఉంటుందన్నారు. ఆయిల్, ఐస్, ఇతర నిర్వహణకు మొత్తంగా రూ.1.50 లక్షల వరకూ ఖర్చు అవుతుందని తెలిపారు. ఖర్చులుపోనూ గతంలో రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఆదాయం సమకూరేదని, ప్రస్తుతం చేపలు దొరక్కపోవడంతో ఖర్చులు కూడా రావట్లేదని ఉప్పాడ మత్స్యకారులు తెలిపారు.గత జగన్ ప్రభుత్వ హయాం నుంచి ఈ సమస్యల పరిష్కారం కోసం మత్స్యకారులు ఆందోళనలు సాగిస్తున్నారు. మత్స్యకారులు గతేడాది ఏప్రిల్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. బీచ్ రోడ్డుని పూర్తిగా నిర్బంధించి పది రోజులపాటు నిరసన గళాన్ని వినిపించారు. ఎన్నికల కోడ్‌తో ఆందోళన విరమించారు. ఎన్నికల సమయంలో ఉప్పాడలో నిర్వహించిన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కాలుష్య పరిశ్రమలను నిలిపేస్తామని హామీ ఇచ్చారు. ఆయన డిప్యూటీ సిఎం అయినప్పటికీ హామీ అమలు కాలేదు. దీంతో, మత్స్యకారులు మళ్లీ ఆందోళనబాట పట్టారు. వేల సంఖ్యలో ఉప్పాడ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ స్పందించి ఇటీవలే వారితో చర్చించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి వంద రోజుల సమయం కావాలని కోరారు. న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ ఎంతవరకు అమలవుతుందో చూడాలి. అయితే వెంటనే అధికారులతో సమస్యపై చర్చించడంతో కొంత ఆశ చిగురిస్తోంది.




# దగ్గుమందుపై తమిళనాడు సర్కార్ నిర్లక్ష్యం

- తగు చర్యలు తీసుకోక పోవడంతోనే సిరప్ మరణాలు
- కేంద్ర ప్రభుత్వవర్గాల గుర్తింపు

**న్యూఢిల్లీ,అక్టోబర్11:** రాష్ట్ర ఔషధ నియంత్రణ సంస్థ నిబంధనలను విస్మరించిందని, కేంద్రం చేసిన సిఫార్సులకు అనుగుణంగా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని గుర్తించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోక పోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్లోకి ప్రవేశించిందని పేర్కొన్నాయి. దగ్గుమందు మరణాలకు తమిళనాడు అధికారుల నిర్లక్ష్యమే కారణమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ కంపెనీని ఇప్పటివరకు వారు ఒక్కసారి కూడా తనిఖీ చేయలేదన్నాయి. దర్యాప్తులో భాగంగా కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ పలు వైఫల్యాలను గుర్తించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దగ్గుమందును తమిళనాడులోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం డైఇథైలిన్ ÷-లగైకాల్ ఉందని తేలింది. ఇది అత్యంత విషపూరితమైనదిగా అధికారులు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ తన దర్యాప్తులో పలు లోపాలను గుర్తించినట్లు సమాచారం. ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారితీసిందని తెలిపాయి. ఆ ఫార్మా సంస్థలో ఏ ప్రభుత్వ ఏజెన్సీ ఆడిట్ నిర్వహించ లేదని తెలుస్తోంది. అలాగే ఔషధ తయారీ సంస్థగా ఈ కంపెనీ కేంద్ర పోర్టల్‌లో రిజిస్టర్ కాలేదని గుర్తించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చే గుడ్ మాన్యుఫాక్చరింగ్ ప్రాక్టీస్ సర్టిఫికెట్ లేకుండానే దశాబ్దాల పాటు ఫార్మా సంస్థ నడిచేందుకు తమిళనాడు ప్రభుత్వం అనుమతివ్వడాన్ని దర్యాప్తు సంస్థ ప్రశ్నించింది. విచారణలో భాగంగా కేంద్ర బృందానికి రాష్ట్ర అధికారులు సహకరించడం లేదని, ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించింది. కాగా, డ్రగ్స్ తయారీ యూనిట్లను తనిఖీ చేయడంలో కేంద్రం విఫలమైందని ఇప్పటికే తమిళనాడు విమర్శించింది. ఈ అంశంపై తమిళనాడు ఆరోగ్యశాఖ మంత్రి సుబ్రమణియన్ మాట్లాడుతూ.. మరింత హాని జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుందని చెప్పారు. ఇక, కంపెనీ యజమానిని రెండు రోజుల క్రితం అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

# మరింత పెరిగిన బంగారం ధరలు



**హైదరాబాద్,అక్టోబర్11:** బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1, 24, 260కు చేరుకుంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 13, 900కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 24, 410కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 14, 050కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా పరుగులు తీస్తోంది. నిన్నటితో పోల్చుకుంటే ఈ రోజు కిలో వెండి ఏకంగా 3000 రూపాయలు పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర 1, 87, 000కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో వెండి ధర రూ. 1, 77, 000గా ఉంది.


# ఆ ..ఆటో డ్రైవర్ కోటీశ్వరుడు

### సోషల్ మీడియా పోస్ట్‌తో షాక్



**బెంగుళూరు,అక్టోబర్11:** సాధారణ ఆటో డ్రైవర్ కోట్లకు పడగలెత్తిన విషయం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఒక ఆటో డ్రైవర్ మహా అయితే రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు సంపాదిస్తుంటాడు. ఇక కొన్నిసార్లు ప్యాసింజర్లు లేకపోతే ఆటోవాలా పరిస్థితి అంతంతే. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో రోజంతా కష్టపడుతూ కుటుంబాన్ని అతికష్టం మీద పోషిస్తుంటారు. ట్రాఫిక్‌లో నానా అవస్థలు పడుతూ, ప్యాసింజర్ల కోసం ఆరాటపడడడంలోనే రోజంతా గడిచిపోతుంది. ఇంటి ఖర్చులు, అప్పులు పోనూ చేతికి మిగిలేది అంతంతే. ఇక తెలుగు రాష్టాల్లో అయితే చెప్పనక్కర్లేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలైనప్పటి నుంచి ఆటో నడుపుకునే వారి పరిస్థితి మరింత దిగజారింది. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి ఎన్నో సార్లు మొరపెట్టుకున్నారు. ఇదిలా ఉంటే.. ఆటోలో ప్రయాణిస్తున్న ఓ ప్యాసింజర్‌కు వినూత్న అనుభవం ఎదురైంది. కార్పొరేట్ మేనేజర్ కంటే ఎక్కువగా ఆటో డ్రైవర్ డబ్బులు సంపాదిస్తున్నాడని తెలిసి ఒక్కసారిగా అవాక్కయ్యాడు. కర్ణాటక రాజధాని బెంగుళూరుకు చెందిన ఆకాష్ ఆనందానీ అనే వ్యక్తి ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పోస్ట్ చూసి షాక్ తింటున్న యూజర్లు షేర్ చేయడంతో అది కాస్త వైరల్‌గా మారింది. ఆఫీస్ పనికోసం వెళ్తున్న ఆకాష్ ఆనందానీ, ఆటోలో బయల్దేరాడు. ఆటోవాలా పక్కన కూర్చొని ఆటో నడుపుతుండగా అతని చేతికున్న యాపిల్ వాచ్, ఎయిర్ పోడ్స్ చూసి ఒక్కసారిగా షాక్ అయ్యాడు. ఆటో డ్రైవర్‌కి యాపిల్ వాచ్ ఏంటని.. పూర్తి విషయాలు తెలుసుకుందామని అతనిని అడిగాడు. ఆటోడ్రైవర్ సమాధానాలు విని ఆ ప్యాసింజర్ ఒక్కసారిగా అవాక్కయ్యాడు. తనకు రూ.4-5 కోట్ల విలువచేసే రెండు ఇళ్లు ఉన్నాయని, వాటిని అద్దెకు ఇస్తే నెలకు రూ.2-3 లక్షల ఆదాయం వస్తుందని ఆటోవాలా చెప్పుకొచ్చాడు. అంతేకాదు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ కంపెనీలో భారీ పెట్టుబడి సైతం పెట్టినట్లు చెప్పాడు. వారం మొత్తం తాను ఆటో నడపనని.. కేవలం వారాంతంలో మాత్రమే తాను ఆటో నడుపుతానని చెప్పుకొచ్చారు. ఆటో డ్రైవర్ చెప్పిన విషయాలకు నివ్వెరపోయిన ఆ ప్యాసింజర్.. ఈ విషయాన్ని సొషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అది కాస్త వైరల్ అయింది.






# పూరన్ ఆత్మహత్యలో దర్యాప్తు ముమ్మరం

**- రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాను తప్పించిన ప్రభుత్వం**

**చండీఘడ్,అక్టోబర్11:** హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య కేసుకు సంబంధించి అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఐపిఎస్ అధికారి ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాపై అధికారులు వేటు వేశారు. పూరన్ ఆత్మహత్యకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో హరియాణా పోలీస్ డైరెక్టర్ శత్రుజీత్ సింగ్ కపూర్‌తో పాటు రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాల పేర్లను చేర్చాలంటూ ఆయన భార్య సీనియర్ ఐఏఎస్ అధికారి అమ్నిత్ కుమార్ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఎస్పీని పదవి నుంచి తొలగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా.. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ అమ్నిత్ కుమార్‌కు లేఖ రాశారు. ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకోవడం తనను షాక్‌కు గురిచేసిందని.. ఎంతో బాధ కలిగించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయం కోసం మీరు చేస్తున్న పోరాటానికి కోట్లాది మంది భారతీయులు అండగా ఉన్నారంటూ ఆమె రాసుకొచ్చారు. 52 ఏళ్ల పూరన్ కుమార్ స్వరాష్ట్రం ఆంధ్రప్రదేశ్. మంగళవారం చండీగఢ్‌లోని తన నివాసంలో ఆయన రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీస్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు, ఇతర అధికారులు ఈ కేసులో నిందితులుగా ఉండటంతో తాను ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అమ్నిత్ కుమార్ ఆరోపించారు. దీనిపై పోలీసులు ఎఫ్ఐఆర్ ÷ల్ చేయగా.. అది అసంతృప్తిగా ఉందని, నిందితులందరి పేర్లు చేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

# టీమిండియా భారీ స్కోరు

- 578-5 వద్ద తొలి ఇన్నింగ్ డిక్లేర్
- సెంచరీలతో అదరగొట్టిన జైస్వాల్, గిల్!
- వెస్టిండీస్ నాలుగు వికెట్లకు 140 పరుగులు
- ఇంకా 378 పరుగుల వెనుకంజలో విండీస్

తొలి టెస్టును ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో కైవసం చేసుకున్న టీమిండియా రెండో టెస్టులోనూ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. శనివారం రెండో రోజు ఆటముగిసే సరికి వెస్టిండీస్ 43 ఓవర్లలో నాలుగు వికెట్లకు 140 పరుగులు చేసింది. వన్ డౌన్ బ్యాటర్ ఆలిక్ అతనాజ్ (41) టాప్ స్కోరర్ గా నిలిచాడు. క్రీజులో షాయ్ హోప్ (31 బ్యాటింగ్), వికెట్ కీపర్ బ్యాటర్ టెవిన్ ఇమ్లాచ్ (14 బ్యాటింగ్) ఉన్నారు. ఇంకా 378 పరుగుల వెనుకంజలో విండీస్ నిలిచింది. భారత బౌలర్లలో రవీంద్ర జడేజాకు మూడు వికెట్లు దక్కాయి. కుల్దీప్ యాదవ్ కు ఒక వికెట్ దక్కింది. అంతకుముందు తొలి ఇన్నింగ్సు ను 578-5 వద్ద భారత్ డిక్లేర్ చేసింది. జోమెల్ వర్రీకాన్ కు మూడు వికెట్లు దక్కాయి. రవీంద్ర జడేజా(3/98) తీన్మార్ బౌలింగ్‌తో రెండో రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 43 ఓవర్లలో 4 వికెట్లకు 140 పరుగులు చేసింది. ఆ జట్టు ఇంకా 378 పరుగుల వెనుకంజలో ఉంది. ఓపెనర్లు త్యాగనరైన్ చంద్రపాల్(67 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 34), జాన్ కాంప్‌బెల్(25 బంతుల్లో 2 ఫోర్లతో 10) మరోసారి నిరాశపర్చగా.. అలిక్ అథనాజే(84 బంతుల్లో 5 ఫోర్లతో 41), షైహోప్(46 బంతుల్లో 5 ఫోర్లతో 31 బ్యాటింగ్) పర్వాలేదనిపించారు. రోస్టన్ ఛేజ్(0) డకౌటవ్వగా.. టెవిన్ ఇమ్లాచ్(14 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో జడేజా మూడు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్ ఒక వికెట్ పడగొట్టాడు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 134.2 ఓవర్లలో 5 వికెట్లకు 518 పరుగుల భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(258 బంతుల్లో 22 ఫోర్లతో 175), శుభ్‌మన్ గిల్(196 బంతుల్లో 2 సిక్స్‌లతో 16 ఫోర్లతో 129 నాటౌట్) శతకాలతో చెలరేగారు. నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 43), ధ్రువ్ జురెల్(79 బంతుల్లో 5 ఫోర్లతో 44), కేఎల్ రాహుల్(54 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 38) హాఫ్ సెంచరీలు చేజార్చుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో జొమెల్ వారికన్(3/98) మూడు వికెట్లు తీయగా.. రోస్టన్ ఛేజ్ ఓ వికెట్ పడగొట్టాడు. మూడో రోజు ఆట మ్యాచ్ గమనాన్ని నిర్దేశించనుంది. వెస్టిండీస్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకొని బ్యాటింగ్ చేస్తే.. మ్యాచ్ రసవత్తరంగా మారుతుంది. అలా కాకుండా పెవిలియన్ క్యూ కడితే భారత్ ఏకపక్ష విజయాన్నందుకోనుంది. రెండో రోజు ఆటలోనూ మూడు సెషన్లలో టీమిండియా ఆధిపత్యం చెలాయించింది. 318/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. రెండో ఓవర్‌లోనే




అనవసర పరుగుకు ప్రయత్నించి యశస్వి జైస్వాల్ రనౌట్‌గా వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్‌తో సమన్వయ లోపం కారణంగా అతను డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన నితీష్ కుమార్ రెడ్డితో కలిసి గిల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో గిల్ 95 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో నితీష్ కుమార్ రెడ్డి దూకుడుగా ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. క్రీజులోకి ధ్రువ్ జురెల్ రాగా.. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడిన గిల్ తొలి సెషన్‌ను ముగించాడు. దాంతో టీమిండియా 427/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.రెండో సెషన్‌లోనూ సాధికారికంగా బ్యాటింగ్ చేసిన గిల్.. 177 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ధ్రువ్ జురెల్ కూడా అతనికి అండగా నిలిచాడు. హాఫ్ సెంచరీ ముంగిట రోస్టన్ ఛేజ్ బౌలింగ్‌లో ధ్రువ్ జురెల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 102 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే ఇండియా తమ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్.. భారత పేసర్లను ఆచితూచి ఆడింది. దాంతో జడేజాను బరిలోకి దింపిన గిల్ ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. ఓపెనర్ కాంప్‌బెల్ కొట్టిన షాట్‌ను షార్ట్ లెగ్ ఫీల్డర్ సాయి సుదర్శన్ అద్భుతంగా అందుకున్నాడు. ఈ క్యాచ్ పట్టే క్రమంలో అతని చేతికి గాయమైంది. క్రీజులోకి వచ్చిన అథనజేతో కలిసి చంద్రపాల్ ఆచితూచి ఆడాడు. దాంతో 26/1 స్కోర్‌తో విండీస్ టీబ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లో విండీస్ ద్వయం సాధికారికంగా బ్యాటింగ్ చేసింది. ఓపికగా ఆడిన ఈ జోడీ వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. హాఫ్ సెంచరీ దిశగా సాగిన చంద్రపాల్‌ను జడేజా రాహుల్ సాయంతో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 66 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. షైహోప్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించిన అలిక్ అథనజే(41)ను కుల్దీప్ యాదవ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే రోస్టన్ ఛేజ్(0)ను జడేజా డకౌట్ చేశాడు.

# శుభమన్ గిల్ 10 టెస్ట్ సెంచరీలు పూర్తి

- వెస్టిండీస్ పై 129 పరుగులుతో కెప్టెన్ ఇన్నింగ్స్
- 5 రికార్డులు బద్దలు కొట్టిన శుభ్‌మన్ గిల్



ఒక బ్యాటర్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పుడు, అతనికి పెద్ద రికార్డులు కూడా చిన్నవిగా కనిపిస్తాయి. టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ విషయంలోనూ ఇదే జరుగుతోంది. ఇటీవల ఇంగ్లాండ్ పర్యటనతో టెస్ట్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టిన గిల్ రికార్డుల జోరు కొనసాగిస్తున్నాడు. అలవోకగా సెంచరీలు చేస్తూ పాత రికార్డులను బద్దలుకొడుతూ, సరికొత్త చరిత్ర తన పేరిట లిఖించుకుంటున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 129 పరుగులు చేసి గిల్ పలు రికార్డులను బద్దలు కొట్టాడు. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ చివరి 12 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో ఇది ఐదవ సెంచరీ. గిల్ తాజా సెంచరీతో టీమ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 518 పరుగులకు ఇన్నింగ్స్ ముగించింది. ఒక ఏడాదిలో భారత టెస్ట్ కెప్టెన్ అత్యధిక సెంచరీలు- శుభ్‌మన్ గిల్ ఈ సంవత్సరం కెప్టెన్ అయిన తర్వాత 5 సెంచరీలు చేశాడు. ఒక భారత టెస్ట్ కెప్టెన్ ఒక సంవత్సరంలో అత్యధిక సెంచరీలు సాధించిన విషయంలో విరాట్ కోహ్లీ రికార్డును గిల్ సమం చేశాడు. విరాట్ కోహ్లీ 2017, 2018లో కెప్టెన్‌గా ఆ సంవత్సరాల్లో ఐదు సెంచరీలు సాధించాడు. సచిన్ టెండూల్కర్ కెప్టెన్‌గా 4 సెంచరీలు సాధించాడు.ఇది స్వదేశంలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లలో శుభ్‌మన్ గిల్ టెస్ట్ కెరీర్‌లో అత్యధిక స్కోరు. ఇంతకుముందు, అతని అత్యధిక వ్యక్తిగత స్కోరు 128 పరుగులు, ఇది 2023లో ఆస్ట్రేలియాపై చేశాడు. తాజా భారత్2లో తన వ్యక్తిగత స్కోరును మెరుగుపరుస్తూ 129 పరుగులు చేశాడు.ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మన్ అయ్యాడు శుభ్‌మన్ గిల్. అతని పేరు మీద ఇప్పుడు 2826 పరుగులు ఉన్నాయి. రిషబ్ పంత్‌ను గిల్ అధిగమించాడు. పంత్ ఇప్పటివరకు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో 2731 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ 2716 పరుగులు, విరాట్ కోహ్లీ 2617 పరుగులతో ఈ జాబితాలో ఆ తరువాత స్థానాల్లో ఉన్నారు. రోహిత్, కోహ్లీలు రిటైర్ కావడంతో ఇక రేసు గిల్, పంత్ మధ్య కొనసాగనుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో కెప్టెన్‌గా అత్యధిక సెంచరీలు సాధించడంలో శుభ్‌మన్ గిల్ పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్, భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మలను కూడా అధిగమించాడు. ఇప్పుడు గిల్ 5 సెంచరీలు సాధించాడు, అయితే రోహిత్ శర్మ, బాబర్ ఆజమ్ కెప్టెన్‌గా నాలుగు సెంచరీలు సాధించారు. అత్యధిక సెంచరీల రికార్డు ఇంగ్లాండ్ కెప్టెన్ జో రూట్ పేరిట ఉంది, అతను కెప్టెన్‌గా 8 శతకాలు చేశాడు. ఒక సంవత్సరంలో అత్యధిక టెస్ట్ సెంచరీలు సాధించిన విషయంలో సునీల్ గవాస్కర్, విరాట్ కోహ్లీతో శుభ్‌మన్ గిల్ సమానమయ్యాడు. గిల్ ఒక సంవత్సరంలో 5 టెస్ట్ సెంచరీలు సాధించాడు. అయితే, ఒక ఏడాదిలో అత్యధిక టెస్ట్ సెంచరీలు సాధించిన భారత రికార్డు సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. సచిన్ 2010లో 7 సెంచరీలు సాధించాడు.

# కొత్త ఆటగాళ్లపై ఆర్సీబీ దృష్టి

- విఫలమైన ఆటగాళ్లను తప్పించే యోచన

17 ఏళ్ల పోరాటం తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఈ ఏడాది విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. మూడుసార్లు ఫైనల్స్ కు వెళ్లి రన్నరప్ తోనే సరిపెట్టుకున్న ఆర్సీబీ.. నాలుగోసారి మాత్రం ఫైనల్ హార్డిల్స్ ను దాటింది. కొత్త కెప్టెన్ రజత్ పతిదార్ తొలిసారి జట్టుకు టైటిల్ రుచి చూపించి, ఎన్నో ఏళ్ల కరువును తీర్చాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఈ ఏడాది డిసెంబర్ లో జరిగే వేలానికి ముందు జట్టులోని ముగ్గురు ఆటగాళ్లను రిలీజ్ చేసే అవకాశముంది. ఈసారి జట్టు అనుభవజ్ఞులు, యువకులతో కూడి ఉండి సూపర్బ్ గా కనిపిస్తోంది. అయినా కూడా కొంతమంది ఆటగాళ్లను నిరూపించుకోలేక పోయారు. వాళ్లకు జట్టు నుంచి ఉద్వాసన కలగడం ఖాయమని తెలుస్తోంది. రాబోయే వేలానికి పర్స్ అమౌంట్ ను సమకూర్చుకోవడం కోసం ఆర్సీబీ ఈ చర్యలు చేపట్టవచ్చని తెలుస్తోంది.2011 నుంచి ఐపీఎల్లో ఆడుతున్న మయాంక్.. ఇప్పటివరకు రెండు సీజన్లలో ఆడాడు. 2700లకు పైగా పరుగులను సాధించాడు. అయితే గతేడాది నాలుగు మ్యాచ్ ల్లో అవకాశం లభించినప్పటికీ కేవలం 96 పరుగులను మాత్రమే చేశాడు. వెటరన్ ఆటగాడు కావడం, యువకులతో పోటీ తీవ్రంగా ఉండటంతో మయాంక్ ఐపీఎల్ కు దూరమయ్యే అవకాశముంది. అంతకుముందు ఏడాది తను సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడినా విఫలమయ్యాడు. దీంతో ఈసారి అతనికి జట్టు నుంచి ఉద్వాసన తప్పక పోవచ్చని తెలుస్తోంది. 2024 సీజన్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆల్ రౌండ్ ప్రదర్శన చేసిన రసిఖ్.. ఈసారి మాత్రం




పూర్తిగా తేలిపోయాడు. ఈ సీజన్లో కేవలం 6 ఓవర్లు వేసినప్పటికీ ఒక్క వికెట్ కూడా తీయలేక పోయాడు. బ్యాటింగ్ లోనూ అతని ప్రదర్శన అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో ఈ అన్ క్యాప్డ్ ప్లేయర్ ను వేలానికి ముందుగా రిలీజ్ చేయవచ్చు. అయితే ఆల్ రౌండ్ నైపుణ్యాలు ఉండటం, యువకుడు అవడంతోట తనను వేరే ఫ్రాంచైజీ తీసుకునే అవకాశాలు ఉన్నాయి. స్పిన్ బౌలింగ్, విధ్వంసక బ్యాటింగ్ తో అలరించే లియామ్.. తమ జట్టులో ఉండాలని అన్ని జట్లు కోరుకుంటాయి. అయితే ఈ సీజన్ లో తన ప్రదర్శన పేలవంగా ఉంది. అంచనాలకు తగినట్లుగా రాణించడంలో ఘోరంగా విఫలమయ్యాడు. పది మ్యాచ్ లు ఆడిన తను కేవలం 112 పరుగులు మాత్రమే చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 133 ఉంది. ఈ క్రమంలో తనకు కూడా ఎగ్జిట్ డోర్ ను ఫ్రాంచైజీ చూపించే అవకాశముంది. అయితే ఎప్పుడు ఎలా ఆడతాడో తెలియని లివింగ్ స్టన్.. వేలానికి ముందు మిగతా టోర్నీల్లో సత్తా చాటి, ఫామ్ లోకి వస్తే తనను రిటైన్ చేసే అవకాశాలను కూడా తోసిపుచ్చలేం. ఏదేమైనా వేలానికి దాదాపు రెండు నెలలు గడువు ఉండటంతో ఈ లోపు ఫ్రాంచైజీ ఏదైనా

# కోచ్‌గా న్యూజిలాండ్ చేతిలో పరాజయాన్ని మరిచిపోలేను

**- టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్**

టీమిండియా హెడ్ కోచ్‌గా సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఎదురైన సిరీస్ పరాజయాన్ని తాను మరిచిపోలేనని గౌతమ్ గంభీర్ తెలిపాడు. జీవితాంతం ఈ ఓటమి తనను వెంటాడుతుందని చెప్పాడు. ఈ పరాజయాన్ని మరిచిపోయే ప్రయత్నం కూడా చేయనని, తమ ఆటగాళ్లకు పదే పదే గుర్తు చేస్తానని కూడా చెప్పాడు. రాహుల్ ద్రవిడ్ అనంతరం టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ గంభీర్.. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు ఆసియా కప్ 2025 టోర్నీల్లో టీమిండియాను విజేతగా నిలిపాడు. కానీ సుదీర్ఘ ఫార్మాట్‌లో మాత్రం గంభీర్ హెడ్ కోచ్‌గా ఘోర పరాజయాలను చవిచూసాడు.అతని పర్యవేక్షణలో టీమిండియా సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయ్యింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే సొంతగడ్డపై క్లీన్ స్వీప్ కావడం ఇదే తొలిసారి. ఈ పరాజయంతో టీమిండియా డబ్ల్యూటీసీ 2025 ఫైనల్‌కు కూడా అర్హత సాధించలేకపోయింది. తాజాగా ఈ పరాజయంపై స్పందించిన గంభీర్



ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వెస్టిండీస్‌తో రెండో టెస్ట్ సందర్భంగా రెండో రోజు ఆట లంచ్ బ్రేక్‌లో అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన గంభీర్.. డబ్ల్యూటీసీ ఛాంపియన్‌గా నిలవాలంటే విదేశాల్లో కూడా రాణించాలని చెప్పాడు.

# రవీంద్ర జడేజా తీన్మార్..

రవీంద్ర జడేజా(3/98) తీన్మార్ బౌలింగ్‌తో రెండో రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 43 ఓవర్లలో 4 వికెట్లకు 140 పరుగులు చేసింది. ఆ జట్టు ఇంకా 378 పరుగుల వెనుకంజలో ఉంది.ఓపెనర్లు త్యాగనరైన్ చంద్రపాల్(67 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 34), జాన్ కాంప్‌బెల్(25 బంతుల్లో 2 ఫోర్లతో 10) మరోసారి నిరాశపర్చగా.. అలిక్ అథనాజే(84 బంతుల్లో 5 ఫోర్లతో 41), షైహోప్(46 బంతుల్లో 5 ఫోర్లతో 31 బ్యాటింగ్) పర్వాలేదనిపించారు. రోస్టన్ ఛేజ్(0) డకౌటవ్వగా.. టెవిన్ ఇమ్లాచ్(14 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో జడేజా మూడు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్ ఒక వికెట్ పడగొట్టాడు.అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 134.2 ఓవర్లలో 5 వికెట్లకు 518 పరుగుల భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(258 బంతుల్లో 22 ఫోర్లతో 175), శుభ్‌మన్ గిల్(196 బంతుల్లో 2 సిక్స్‌లతో 16 ఫోర్లతో 129 నాటౌట్) శతకాలతో చెలరేగారు. నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 43), ధ్రువ్ జురెల్(79 బంతుల్లో 5 ఫోర్లతో 44), కేఎల్ రాహుల్(54 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 38) హాఫ్ సెంచరీలు చేజార్చుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో జొమెల్ వారికన్(3/98) మూడు వికెట్లు తీయగా.. రోస్టన్ ఛేజ్ ఓ వికెట్ పడగొట్టాడు. మూడో రోజు ఆట మ్యాచ్ గమనాన్ని నిర్దేశించనుంది. వెస్టిండీస్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకొని బ్యాటింగ్ చేస్తే.. మ్యాచ్ రసవత్తరంగా మారుతుంది. అలా కాకుండా పెవిలియన్ క్యూ కడితే భారత్ ఏకపక్ష విజయాన్నందుకోనుంది. రెండో రోజు ఆటలోనూ మూడు సెషన్లలో టీమిండియా ఆధిపత్యం చెలాయించింది.318/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. రెండో ఓవర్‌లోనే అనవసర పరుగుకు ప్రయత్నించి యశస్వి జైస్వాల్ రనౌట్‌గా వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్‌తో సమన్వయ లోపం కారణంగా అతను డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన నితీష్ కుమార్




రెడ్డితో కలిసి గిల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో గిల్ 95 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో నితీష్ కుమార్ రెడ్డి దూకుడుగా ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. క్రీజులోకి ధ్రువ్ జురెల్ రాగా.. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడిన గిల్ తొలి సెషన్‌ను ముగించాడు. దాంతో టీమిండియా 427/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.రెండో సెషన్‌లోనూ సాధికారికంగా బ్యాటింగ్ చేసిన గిల్.. 177 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ధ్రువ్ జురెల్ కూడా అతనికి అండగా నిలిచాడు. హాఫ్ సెంచరీ ముంగిట రోస్టన్ ఛేజ్ బౌలింగ్‌లో ధ్రువ్ జురెల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 102 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే ఇండియా తమ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది.అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్.. భారత పేసర్లను ఆచితూచి ఆడింది. దాంతో జడేజాను బరిలోకి దింపిన గిల్ ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. ఓపెనర్ కాంప్‌బెల్ కొట్టిన షాట్‌ను షార్ట్ లెగ్ ఫీల్డర్ సాయి సుదర్శన్ అద్భుతంగా అందుకున్నాడు. ఈ క్యాచ్ పట్టే క్రమంలో అతని చేతికి గాయమైంది.



# రౌడీ జనార్ధన్‌గా వస్తున్న విజయ్ దేవరకొండ

వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు విజయ్ దేవరకొండ.. ఈ హీరో మరో చిత్రం 'రౌడీ జనార్దన్' ప్రారంభమైంది. రవి కిరణ్ కోలా దర్శకత్వం వహించనున్న ఈ సినిమాలో విజయ్ సరసన కీర్తి సురేశ్ నటిస్తున్నారు. శనివారం పూజా కార్యక్రమాలతో ఈ సినిమా ప్రారంభమైంది. నిర్మాత అల్లు అరవింద్ కల్‌ఆప్ కొట్టారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట షేర్ అవుతున్నాయి. ఈ కార్యక్రమానికి నిర్మాతలు దిల్ రాజు, అల్లు అరవింద్ హాజరయ్యారు. 'రాజావారు రాణిగారు' సినిమాతో తెలుగు ప్రేక్షకులను మెప్పించిన దర్శకుడే రవికిరణ్ కోలా. తొలి మూవీకి భిన్నంగా ఈసారి విజయ్‌తో యాక్షన్‌కు ప్రాధాన్యం ఉన్న కథను తెరకెక్కించనున్నారు. ఈనెల 16 నుంచి ముంబయిలో ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మొదటిసారి విజయ్ సరసన కీర్తి సురేశ్ కనిపించనుండడంతో దీనిపై ఆసక్తి ఏర్పడింది.

# మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

## బిగ్‌బి అమితాబ్‌కు బర్త్‌డే విషెస్ చెప్పిన ప్రభాస్



బాలీవుడ్ సూపర్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ అక్టోబర్ 11న అంటే..శనివారం 83వ ఏడాదిలోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా అతడికి సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుఉన్నాయి. టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బిగ్ బీకి బర్త్ డే విషెస్ తెలిపారు. ఈ పోస్టులో 'మీకు దగ్గర ఉండి మీ వర్క్‌ను చూడడం, మీతో కలిసి స్క్రీన్ పంచుకోవడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను.. మీరు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలి అంటూ రెబల్ స్టార్ ప్రభాస్ విషెస్ చేశారు. ఇక, వీరిద్దరి కాంబినేషన్‌లో గతేడాది విడుదలైన 'కల్కి 2898 ఏడీ' థియేటర్లలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. భారీ బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ రూ.1000 కోట్లకు పైగా వసూళు రాబట్టింది. ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, ప్రభాస్ భైరవగా నటించారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు కొనసాగుతున్నాయి. అయితే, ప్రస్తుతం 'కల్కి2'కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి ఇప్పటికే దీపిక పదుకొణెను వైజంతి మూవీస్ తొలగించిన విషయం తెలిసిందే. దీంతో కల్కి2 సీక్వెల్‌లో ఆమె పాత్రను ఎవరు పోషిస్తారా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ పాత్రలో బాలీవుడ్ క్వీన్ అలియా భట్ నటించనున్నట్లు న్యూస్ వస్తుంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన కోసం అభిమానులు వేచి చూస్తున్నారు.



# ఓ భారీ సినిమా కోసం కష్టపడుతున్నా

## అల్లుతో సినిమాపై అట్లీ కామెంట్స్



అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా గురించి అట్లీ ఓ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రేక్షకులు ఆశ్చర్యపోయే ప్రపంచాన్ని సృష్టించనున్నట్లు తెలిపారు. తాజాగా బెంగళూర్‌లో జరిగిన పికిల్‌బాల్ టోర్నమెంట్‌కు అట్లీ అతిథిగా హాజరయ్యారు. ఇందులో ఈ మూవీ గురించి మాట్లాడారు. 'ఏదైనా ఒక్క ఆలోచనతోనే ప్రారంభమవుతుంది. ఈ సినిమాతో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వడానికి మేం ప్రయత్నిస్తున్నాం. ఆడియన్స్ ఆశ్చర్యపోయేలా కొత్త ప్రపంచాన్ని సృష్టించనున్నాం. దేవుడు మా ప్రయాణంలో ప్రతి అడుగులోనూ తోడున్నాడు. ఆయన దయ వల్ల అంతా మేం అనుకున్నట్లే జరుగుతుందని ఆశిస్తున్నా. ఇంత భారీ ప్రాజెక్ట్‌ను రూపొందించడం రిస్క్‌గా అనుకోవడం లేదు. నేను దీన్ని ఎంజాయ్ చేస్తున్నా మరి కొన్ని నెలల్లో మీరు దీన్ని ఆస్వాదిస్తారని అట్లీ తెలిపారు. ఇక తాజాగా వచ్చిన 'కాంతార చాప్టర్ 1'పై అట్లీ ప్రశంసలు కురిపించారు. అదో అద్భుతమన్నారు. 'కాంతార 1'ను నేను మొదటి రోజు చూశాను. విదేశాల్లో ఉండడంతో థియేటర్‌కు వెళ్లడం కోసం దాదాపు రెండున్నర గంటలు డ్రైవ్ చేసుకుంటూ వెళ్లాను. సినిమా చూడగానే రిషబ్‌కు ఫోన్ చేసి అభినందించా. నేను చాలా గౌరవించే వ్యక్తుల్లో రిషబ్ ఒకరు. నాకు మంచి స్నేహితుడు. ఇలాంటి సినిమాను రూపొందించడం ఎంత కష్టమో ఒక దర్శకుడిగా నాకు తెలుసు. రిషబ్ ఎంతోమందికి స్ఫూర్తి. ఆయన ఈ సినిమాతో మరో జాతీయ అవార్డు గెలుచుకోవాలని ఆశిస్తున్నానని అట్లీ తెలిపారు.

# ఘనంగా నార్నే నితిన్ వివాహం..

## బావమరిది పెళ్లిలో తారక్ ఫ్యామిలీ సందడి



యంగ్ టైగర్ ఎన్టీఆర్ బావమరిది, టాలీవుడ్ యువ నటుడు నార్నే నితిన్ ఒక ఇంటివాడయ్యారు. శివానీ అనే యువతితో ఆయన వివాహం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్ శివారులోని శంకర్‌పల్లిలో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ పెళ్లిలో జూనియర్ ఎన్టీఆర్ తన సతీమణి లక్ష్మీ ప్రణతి, కుమారులు అభయ్ రామ్, భార్గవ్ రామ్‌లతో కలిసి పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

వధువు శివానీ నెల్లూరు జిల్లాకు చెందిన వెంకట కృష్ణ ప్రసాద్, స్వరూప దంపతుల కుమార్తె. ఆమె కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. అంతేకాకుండా ఆమె టాలీవుడ్ సీనియర్ హీరో దగ్గుబాటి వెంకటేశ్‌కు బంధువుల అమ్మాయి కావడం విశేషం. దీంతో ఈ వివాహం సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. గతేడాది నవంబర్ 3న నితిన్, శివానీల నిశ్చితార్థం హైదరాబాద్‌లో జరగ్గా, ఇప్పుడు పెళ్లి బంధంతో ఒక్కటయ్యారు."మ్యాడ్" సినిమాతో 2023లో హీరోగా పరిచయమైన నార్నే నితిన్, తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత "ఆయ్", "మ్యాడ్ స్క్వేర్" వంటి చిత్రాలతో వరుస విజయాలు అందుకుని ఇండస్ట్రీలో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇటీవలే "శ్రీశ్రీశ్రీ రాజావారు" సినిమాతో ప్రేక్షకులను పలకరించారు.



# లక్‌కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి

తొలి సినిమాతోనే తెలుగులో గ్రాండ్ సక్సెస్ అందుకున్న భామల్లో ఒకరు కృతిశెట్టి. ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. అద్భుతమైన నటనతో కుర్రకారు మనసు దోచేసిన కృతిశెట్టి ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు మాత్రం కృతిశెట్టికి నిరాశనే మిగిల్చాయని చెప్పాలి. కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన కస్టడీ, మనమే, ది వారియర్, మాచెర్ల నియోజకవర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ వరుస ఫెయిల్యూర్స్ టాలీవుడ్‌లో కృతిశెట్టి ప్రయాణంపై ప్రభావం చూపించాయి. అయితే ఇక చేసేదేమి లేక తమిళంలో తన లక్‌ను పరీక్షించుకోవాలనుకున్నకృతిశెట్టి అక్కడ మూడు సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పాపులర్ యాక్టర్లతో సినిమాలు చేసి.. షూటింగ్స్ పూర్తి చేసినా పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చాయి. తీవ్ర నిరాశలో ఉండిపోయిన కృతిశెట్టి అభిమానుల కోసం వరుసగా ఆ సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి. పై మూడు సినిమాలు ఒకేసారి ఒకే నెలలో విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఈ మూడు ప్రాజెక్టులు కూడా

# సిద్ధూ సినిమా.. ఓ రొమాంటిక్ డ్రామా హీరోయిన్ శ్రీనిధిశెట్టి

కేజీఎఫ్ సినిమాతో హీరోయిన్‌గా బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది శ్రీనిధి శెట్టి. తెలుగులో నానితో హిట్ 3లో కలిసి నటించింది. ఈ భామ ప్రస్తుతం సిద్ధుజొన్నలగడ్డతో రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెలుసు కదా సినిమాలో నటిస్తుంది. ఈ మూవీ అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది శ్రీనిధిశెట్టి. చిట్ చాట్ సెషన్‌లో శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ.. కేజీఎఫ్, హిట్ 3 లాంటి వయోలెన్స్, రక్తపాతం చుట్టూ తిరిగే సినిమాల తర్వాత సున్నిత భావోద్వేగాలతో సాగే సినిమా ఇది. ఈ మూవీ నాకు ఉత్తేజాన్ని కలిగించే మార్పులాంటిది. ఈ చిత్రాన్ని ప్రతీ ఒక్కరూ ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నానంది. తెలుసు కదా ప్రేమ, ఎమోషన్, నవ్వులు, అందమైన పాటలతో సాగే కమర్షియల్ సినిమా. ఈ సినిమా చూసిన తర్వాత మూవీ లవర్స్ ఒక అందమైన రొమాంటిక్ డ్రామాను చూసినట్టు ఫీల్ అవుతారంది శ్రీనిధి శెట్టి . సినిమాకు పనిచేయడం గురించి మాట్లాడుతూ.. నాకు డైరెక్టర్ నీరజ కోన, సిద్ధు, రాశీ ఖన్నాతో కలిసి నటించే అద్భుతమైన సమయం దొరికింది. నీరజ కోన చాలా సపోర్ట్‌గా నిలిచే వ్యక్తి. ప్రేక్షకులు ఖచ్చితంగా సిద్ధు పాత్రతో ప్రేమలో పడిపోతారు. అతడికి ప్రతీ విభాగంలో అద్భుతమైన ప్రావీణ్యం ఉంది. రాశీఖన్నా చాలా క్రమశిక్షణతో ఉండే వ్యక్తి అని చెప్పుకొచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి పనిచేయడం గొప్పగా భావిస్తున్నానంది. సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉన్న

